RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| | | | | | |
|---|---|---|---|---|---|
| మల్కాజ్‌గిరి | సంపుటి : 3 | సంచిక : 185 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం, జనవరి 14 , 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 185 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, January, 14 , 2026 | PAGES : 8 RS : 4 /- |




## ఇరాన్‌తో వ్యాపారం చేస్తే అమెరికా

# ‘టారిఫ్’ వాత

### ట్రంప్ సంచలన ప్రకటన

వాషింగ్టన్: ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడిని తీవ్రతరం చేశారు. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగించే ఏ దేశమైనా, అమెరికాతో చేసే వ్యాపారంపై 25 శాతం అదనపు టారిఫ్ (సుంకం) చెల్లించాల్సి ఉంటుందని సోమవారం సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌లో జరుగుతున్న ప్రజా నిరసనలపై అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెను మార్పులకు దారితీసేలా ఉంది. ఇరాన్‌కు ప్రధాన వాణిజ్య భాగస్వాములుగా ఉన్న భారత్, చైనా, టర్కీ, యూఏఈ వంటి దేశాలపై ఇది నేరుగా ప్రభావం చూపుతుంది.




## భారతీయులకు జర్మనీ

# తీపి కబురు

### ఇకపై ట్రాన్సిట్ వీసా అవసరం లేదు!

- జర్మనీ మీదుగా ఇతర దేశాలకు వెళ్లే భారతీయులకు వీసా కష్టాల నుంచి విముక్తి
- జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్స్ భారత పర్యటనలో కీలక ప్రకటన
- రెండు దేశాల మధ్య బలపడనున్న వ్యూహాత్మక సంబంధాలు
- జర్మనీలో పెరగనున్న భారతీయ విద్యార్థులు, నిపుణుల అవకాశాలు

ఢిల్లీ,: అంతర్జాతీయ ప్రయాణాలు చేసే భారతీయులకు జర్మనీ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. జర్మనీ మీదుగా మూడో దేశానికి వెళ్లే భారతీయ ప్రయాణికులు ఇకపై విడిగా ట్రాన్సిట్ వీసా తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్స్ మధ్య జరిగిన భేటీ అనంతరం విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. సాధారణంగా భారతీయులు జర్మనీ విమానాశ్రయాల ద్వారా ఇతర దేశాలకు వెళ్లాలంటే ట్రాన్సిట్ వీసా తప్పనిసరి. తాజా నిర్ణయంతో పేపర్ వర్క్ తగ్గడమే కాకుండా ప్రయాణం మరింత వేగంగా, సులభంగా సాగుతుంది. ఈ చారిత్రాత్మక నిర్ణయంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఛాన్సలర్ మెర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇది రెండు దేశాల ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఛాన్సలర్ మెర్స్ తొలిసారిగా భారత్‌లో పర్యటిస్తున్న క్రమంలో విద్య, పరిశోధన, ఉపాధి రంగాలపై ప్రత్యేక చర్చలు జరిగాయి. జర్మనీలో పెరుగుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్యను నేతలు స్వాగతించారు.



## ఇరాన్ సంక్షోభం..

### రష్యాకు నెల రోజుల్లో

# మూడో గట్టి ఎదురుదెబ్బ

- ప్రభుత్వ వ్యతిరేక నిరసనలతో అట్టుడుకుతున్న ఇరాన్
- తీవ్ర ఆర్థిక సంక్షోభంతో మొదలై పాలన మార్పు డిమాండ్
- ఇంటర్నెట్ నిలిపివేసి ఉక్కుపాదం మోపుతున్న ప్రభుత్వం
- ఆందోళనల్లో వేలాది మంది మృతి చెందినట్లు ఆరోపణలు
- రష్యాకు నెల రోజుల వ్యవధిలో ఇది మూడో ఎదురుదెబ్బ

ఢిల్లీ,: ఇరాన్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలతో అట్టుడుకుతోంది. తీవ్ర ఆర్థిక సంక్షోభంతో మొదలైన ఈ ఆందోళనలు, ఇప్పుడు దేశ నాయకత్వాన్ని మార్చాలనే డిమాండ్‌తో విప్లవంగా మారుతున్నాయి. ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ, దేశవ్యాప్తంగా ఇంటర్నెట్‌ను దాదాపుగా నిలిపివేసి, వందలాది మంది మృతికి కారణమవుతున్నా ప్రజలు వెనక్కి తగ్గడం లేదు. ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలోనే కాకుండా ప్రపంచ రాజకీయాల్లోనూ తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి.




## ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా

# బుద్ధి చెబుతాం

- ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం
- భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత
- షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

న్యూఢిల్లీ, జనవరి13 : ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి.



## కుంభమేళాకు మించి

# సమ్మక్క-సారలమ్మ జాతర

- రూ. 250 కోట్లకుపైగా నిధులతో పనులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు..

## కేటీఆర్‌కు మరో

# అరుదైన గౌరవం..

### కొలంబియా బిజినెస్ స్కూల్‌లో ప్రసంగించాలని ఆహ్వానం


**హైదరాబాద్,తెలంగాణ దిశ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బీఆర్ఎస్ హయాంలో మంత్రిగా ఆయన చేసిన అసాధారణ కృషిని, తెలంగాణను ప్రపంచపటంలో సమున్నత స్థాయిలో నిలిపిన తీరును గుర్తిస్తూ.. అంతర్జాతీయ వేదికలపై ఆయన ఆలోచనలను పంచుకోవాల్సిందిగా ఆహ్వానం అందింది. సాంకేతికత, పాలన, సుస్థిర అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన ప్రపంచవ్యాప్తంగా విద్యా, విధాన నిర్ణేత, వ్యాపార వేదికలపై బలమైన ముద్ర వేసింది. ఈ క్రమంలో న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ లో 2026 ఏప్రిల్ 4న జరగనున్న ‘21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ ’ లో ప్రసంగించాలని కేటీఆర్‌కు ఆహ్వానం అందించింది.



# గులాబీ చిక్కుముళ్లు..

## కవిత తప్పేంత..? కేటీఆర్ చేసిన ద్రోహం ఏంటి..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**రాజకీయాలలో ముఖ్యంగా కుటుం బాలునడిపే పార్టీలలో అంతర్గతంగా కుమ్ములా టలు చోటు చేసుకోవడం మనదేశంలో కొత్తేమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీలో సంజయ్ గాంధీ వ్యవహార శైలి ఈ దేశ ప్రజలకు సుపరిచితమే. తమిళనాడులో డీఎంకే, ఉత్తర్ ప్రదేశ్‌లో సమాజ్ వాదీ పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహర ణలు.. అంతిమంగా అధికారం కోసం, అలవిమాలి న సంపాదన కోసం జరిగే పోరాటాలు ప్రాంతీయ కుటుంబ పార్టీల అసలు బాగోతాన్ని బయటపెడతా యి. ఇప్పుడు ఈ జాబితాలోకి భారత రాష్ట్ర సమితి కూడాచేరింది. 2014లో అధికారంలోకి వచ్చిన భారతరాష్ట్ర సమితి..తెలంగాణలో వ్యవస్థలను ఎంత నాశనంచేయాలోఅంత చేసింది. ప్రత్యర్థిపార్టీల ఎమ్మె ల్యేలను అడ్డగోలుగా కొనేసింది. ప్రతిప క్షం అనేది లేకుండా చూసుకుంది. కాళేశ్వరం నుంచి మొదలు పెడితే గొర్రెల పంపిణీ వరకు ఇలా ప్రతి పథకంలో నూ అవినీతి జరిగిందని, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వినిపించాయి.



## వీధి కుక్కల బాధ్యత

# రాష్ట్రాలదే

- ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు


న్యూఢిల్లీ, : వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటుకు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది.

# గృహజ్యోతి లబ్ధిదారులకు సంక్రాంతి పండగ శుభాకాంక్షల పత్రాల పంపిణీ

## - టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 13, (తెలంగాణ దిశ)** :ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశాల ప్రతులను 295 డివిజన్ భౌరంపేట్ లో గృహజ్యోతి లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి పథకం అమలు చేసి తెలంగాణ ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసరాగా నిలిచిందని అన్నారు. దేశంలోనే కని విని ఎరగని రీతిలో అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు జీరో బిల్లును అమలు చేసి తెలంగాణ ఆడబిడ్డలకు గృహజ్యోతి పథకంతో వారి కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనంత ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ పథకం ద్వారా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో లక్షా 25 వేల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. గృహ జ్యోతి పథకం ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ బృహత్తర పథకాన్ని తీసుకొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి లబ్ధిదారులకు, రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద లబ్ధిదారుల తరపున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 3,593 కోట్లు చెల్లించిందని అన్నారు. రైతులకు నిరంతర విద్యుత్



సరఫరా భరోసా కల్పిస్తూ వ్యవసాయదారులకు 2024 లో 97,893, 2025 లో 1,00,267 నూతన విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిద్దిల యాదిరెడ్డి, నర్సారెడ్డి తేజరెడ్డి, విద్యుత్ అధికారులు డిఈ శ్రీనివాస్ గౌడ్, ఎడిఈ ప్రేమ్ కుమార్, ఎఈ సాయి కిరణ్, లైన్మెన్ శివకుమార్ సీనియర్ నాయకులు నర్సారెడ్డి బాల్ రెడ్డి, ఆర్కెల విజయ్ గౌడ్, జిల్లా ఫిషర్ మెన్ అధ్యక్షుడు పోచి మహేష్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఆంజనేయ వర్మ, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బి. చిరంజీవి, జిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను ప్రతిబింబించే గొప్ప పండుగ సంక్రాంతి

## - కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్



**ఏఎస్ రావునగర్, జనవరి 13, తెలంగాణ దిశ)**ఏఎస్ రావునగర్ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూౌఈ సందర్భంగా కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను ప్రతిబింబించే గొప్ప పండుగ అని అన్నారు. రైతులు పండించిన పంటలకు కృతజ్ఞతలు తెలుపుతూ, కుటుంబ సభ్యులు, పొరుగువారు అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే ఈ పండుగ మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాక్షించారు. ముఖ్యంగా ఏఎస్ రావునగర్ డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చేలా కొనసాగుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ క్యాంపైన్ లో భాగంగా అవగాహన సదస్సు








**కుషాయిగూడ, జనవరి 13, (తెలంగాణ దిశ)**తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్రంలో యాక్సిడెంట్స్ తగ్గించాలని లక్ష్యంతో ఆవిష్కరించిన అరైవ్ అలైవ్ క్యాంపైన్ లో భాగంగా మంగళవారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈసీఐఎల్ లో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఉప్పల్ డిసిపి కె. సురేష్ కుమార్ హాజరయ్యారు. అదే విధంగా ఏసిపి వై. వెంకట్ రెడ్డి, కుషాయిగూడ బస్సు డిపో మేనేజర్ వేణుగోపాల్ హాజరైన వారికి అవగాహన కల్పించారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది చొరవ తీసుకొని, ఈ మధ్యకాలంలో ప్రమాదాల ద్వారా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను అలాగే ఆక్సిడెంట్ బాధితులను పిలిపించారు. దీని వల్ల వారు ఈ సదస్సులో పాల్గొన్న ఇతర సభ్యులతో వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ట్రాఫిక్ పిఎస్ ఇన్ స్పెక్టర్, మౌలాలి పిఎస్ ఇన్ స్పెక్టర్, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది తో పాటు రోడ్ సేఫ్టీ సిబ్బంది, ఆటో యూనియన్, అలాగే పిఎస్ పరిధిలోని వివిధ కాలనీలా సంక్షేమ సంఘాల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అరైవ్ అలైవ్ క్యాంపైన్-2026 కార్యక్రమం జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు నిర్వహించనున్నట్లు ప్రకటించారు ఈ సందర్భంగా రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. నేను.... టాఫిక్ నియమాలను పాటిస్తానని, హెల్మెట్ లేదా సీటు బెట్టను ధరిస్తానని, మద్యం సేవించి వాహనం నడపనని, పరిమితికి మించిన వేగంతో వాహనం నడపనని, నేను నడిపే వాహనంపై పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించనని, తద్వారా నా ప్రాణాలను, నాతోపాటు ప్రయాణించే వారి ప్రాణాలను కాపాడుతానని ప్రతిజ్ఞ చేయు చున్నాను.. అని ప్రతి ఒక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.

# గృహజ్యోతి లబ్ధిదారులకు సంక్రాంతి పండగ శుభాకాంక్షల పత్రాల పంపిణీ

## - కాంగ్రెస్ పార్టీ 279 డివిజన్ సీనియర్ నాయకులు సిద్దినోళ్ల సంజీవరెడ్డి





**కుత్బుల్లాపూర్, జనవరి 13, (తెలంగాణ దిశ)** :ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశాల ప్రతులను మంగళవారం 279 డివిజన్ రోడా మేస్త్రి పరిధిలో శ్రీరామ్ నగర్ ఎన్టీఆర్ నగర్ కాలనీల్లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు సిద్దినోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అక్షరాలా అమలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని సంజీవరెడ్డి అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని కుటుంబాలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఉ చితంగా రాష్ట్రంలో 52,82,482 కుటుంబాలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ గాజుల రామారం ఏఈ చైతన్య భార్గవ్, ఎఎల్ఎం ప్రశాంత్, ఎంఆర్ మోనోజ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పండరి రావు, బేకరి గుడ్డ అధ్యక్షులు గఫార్, రహీం,కలీం, కాజ,గోరె , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్లు ప్రారంభం







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 13, (తెలంగాణ దిశ)** :మహిళ శిశు వికలాంగులు, వయో వృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జీడిమెట్ల, శామీర్ పేట్ లలో వయో వృద్ధుల డే కేర్ సెంటర్లు ప్రణామ్ 1 అండ్ 2 లను మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఇందులో భాగంగా వయో వృద్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, విశాలమైన భవనం, సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అదే విధంగా వయోవృద్ధులకు మానసిక, శారీరక ఉల్లాసం కోసం చెస్, క్యారమ్స్ సదుపాయలను కల్పించడం జరుగుతుందన్నారు. వయోవృద్ధుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు వారంలో ఒక్కసారి మెడికల్ ఆఫీసర్, ఎఎన్ఎం విజిట్ చేసి, వయోవృద్ధుల ఆరోగ్యాన్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి రోజు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ డే-కేర్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహిళ శిశు వికలాంగులు వయోవృద్ధులు సంక్షేమ శాఖ అధికారి శారద, సిపిడిఓ రేణుక ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాప్రాలో రెండవ రోజు ఈ వేస్ట్ సేకరణకు విశేష స్పందన

## - జోనల్ కమిషనర్ శ్రీమతి రాధిక గుప్త





**కుషాయిగూడ, జనవరి 13, (తెలంగాణ దిశ)** :కాపురలో రెండవ రోజు ఈ వేస్ట్ సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మంగళవారం కుషాయిగూడ లో వచ్చే పట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా ఆదనపు కలెక్టర్, జిహెచ్ఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల నుంచి ఈ వ్యర్థాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ డిఈ రవి, సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంపల్లి పద్మారెడ్డి, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, చిదం బాలనర్సింహా వంశరాజ్, మున్సిపల్ జవాన్ రాజన్, ఎస్ఎఫ్ఏలు శివకృష్ణ, లక్ష్మి, అశ్విన్ ప్రసాద్, అరవింద్, కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో రేషన్ షాప్ ప్రారంభం





**కుత్బుల్లాపూర్, జనవరి 13, తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి డబుల్ రూమ్ ప్రాంతంలో శ్రీహరి ఏర్పాటు చేసిన రేషన్ షాపును మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అదే విధంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల బ్రహ్మాచారి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, మైసిగారి శ్రీనివాస్, రాంచందర్ నాయక్, మల్లికార్జున్, ఆది రెడ్డి, రహీమ్ భాయ్, శేఖర్, శ్రీను, డబుల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

# పదిహేడు మంది విద్యార్థులకు రూ. ఏడు లక్షల విలువ చేసే చెక్కుల పంపిణీ



**సైనిక్ పురి, జనవరి 13, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 17 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దాదాపు రూ. 7లక్షల చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తుకు విద్య బాటలు వేస్తుందని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన ప్రతిభావంతమై న విద్యార్థులకు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. వైద్య విద్య అభ్యసించి భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరీ మహేష్ కుమార్ గౌడ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంబీబీఎస్ విద్యార్థులు బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

## - మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 13, (తెలంగాణ దిశ)** :గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి నూతన సంవత్సర క్యాలెండర్ ను బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంగళవా రంఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ బీసీల అభ్యు న్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుపుతూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తాళ్ళఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి బుడంపల్లి నిరంత్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కాసుల మహేష్ గౌడ్, గోపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తిని వినయ్ కుమార్ గౌడ్, రామకృష్ణ, ఎల్గాని వెంకటేష్ గౌడ్, బత్తుల గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి ఏమైంది..?

వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్‌లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినంత కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది. మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నాయి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహమాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెలలో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది. సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణకూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క్ జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది. ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు. ముఖ్యంగా ఏఐ నైపుణ్యాలు అవసరం అన్నారు. క్లయింట్లు ప్రతి సంవత్సరం 15 శాతం మెరుగైన ఉత్పాదక కోరుకుంటున్నారని, కంపెనీలు పాత టెక్నాలజీపై పని చేసే ఉద్యోగులను కోరుకోవని చెప్పారు. అయితే ఎంట్రీ లెవెల్ ఉద్యోగులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. వారికి కొత్త సాంకేతికతపై శిక్షణ ఇస్తే ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఉండదన్నారు. లేఆఫ్స్ కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో ఎక్కుగా మిడ్, హై లెవెల్ ఉద్యోగులే ఉంటున్నారు. ఎంట్రీ లెవెల్ ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం లేదు. జీతాలు ఎక్కువగా ఉండటం, కొత్త నైపుణ్యాలు లేకపోవడంతో కంపెనీలు మిడ్, హై లెవెల్ సిబ్బందిని తొలగించి ఖర్చు తగ్గించుకుంటున్నాయి. ఐటీ ఇండస్ట్రీలోనే కొనసాగాలంటే ఎప్పటికప్పుడు అధునాతన సంకేతికతల్లో నైపుణ్యం పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### కాంగ్రెస్ పార్టీ గుండ్ల పోచంపల్లి అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్





**గుండ్ల పోచంపల్లి, జనవరి 13, (తెలంగాణ దిశ) : .** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ గుండ్ల పోచంపల్లి అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ అన్నారు. గుండ్ల పోచంపల్లి డివిజన్ లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని లక్ష్మీ నగర్ కాలనీలోని లక్ష్మీనారాయణ దేవాలయం ప్రాంగణంలో మహిళా కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగిటి మమత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ వంటి పండుగలు తెలుగు ప్రజల జీవన విధానాన్ని ప్రతిభంభిస్తాయని అన్నారు. భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు మన సంప్రదాయాలకు ప్రతీకని అన్నారు. మహిళా కాంగ్రెస్ మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత మాట్లాడుతూ ముగ్గులేనివి మన ఇంటి ముందు వేసే అలంకరణలు మాత్రమే కాదని, అది మన సంస్కృ తి.. సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ సంస్కృతిని మన పిల్లలకు, భవిష్యత్తు తరాలకు కూడా నేర్పించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళలు విద్య, వైద్య, న్యాయ, రాజకీయాలు, సామాజిక రంగాల్లో ముందుండాలని పిలుపు నిచ్చారు. పోటీ ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కొని, ఆత్మ విశ్వాసంతో మహిళలు కృషి చేస్తే తప్పక విజయం సాధిస్తారని సూచించారు. మహిళా కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగిటి మమత మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. మన పండుగలను మనమే కాపాడుకోవాలని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు, యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే ఒక ప్రయత్నమని అన్నారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాల విలువలు



తెలుస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమంతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేస్తుందన్నారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటికి సుఖ సంతోషాలు, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో ప్రధమ బహుమతి మౌనిక, ద్వితీయ బహుమతి శిరీష, తృతీయ బహుమతి భాగ్యలు గెలుపొందారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు సాయిపేట శ్రీనివాస్, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్, కోమలత చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులిగిల్ల రాజేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ చిల్ల వెంకటేష్, నాయకులు సాయిపేట మల్లేష్, కృష్ణారెడ్డి, కావలి భాస్కర్, కుండ భానుచందర్, మలిగే కిషన్, షబ్బీర్, చిల్ల సాయికుమార్, అబ్రర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల పునర్ వ్యవస్థీకరణ!



**గుంటూరు,తెలంగాణ దిశ :** రాష్ట్రంలో గ్రామపంచాయతీల వ్యవస్థలో కీలకమైన మార్పులే తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ప్రధానంగా పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థలో పలు మార్పులకు సన్నద్ధమైనట్టు సమాచారం. పంచాయతీ కార్యదర్శుల్లో ప్రస్తుతం ఉన్న ఆరంచెల వ్యవస్థను నాలుగు అంచెల వ్యవస్థగా మార్పు చేయనున్నారు. ఈ ప్రతిపాదనకు ఈ నెల పదవ తేదిన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని 26 జిల్లాల జిల్లా పంచాయతీ అధికారుల నుంచి సమగ్ర సమాచారాన్ని కూడా ఇప్పటికే ప్రభుత్వానికి చేరినట్లు సమాచారం, వచ్చే వారంలో దీనికి సంబంధించిన తుది ఉత్తర్వులు వెలువడనున్నా యని సమాచారం. నూతన వ్యవస్థలో గ్రామీణ స్థాయిలో అర్బన్ స్థాయి కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా పరిగణిస్తారు. వీటిని రూర్బన్ (రూరల్, అర్బన్ – ఆర్ అర్బన్) పంచాయతీలుగా నిర్దేశించారు. ఈ పంచాయతీల కార్యదర్శిని రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా (ఆర్‌యుడిఒ) పిలుస్తారు. ప్రస్తుత 'ఎ' గ్రేడ్ పంచాయతీ కార్యదర్శులను ఆర్‌యుడిఒగా నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలంటే పది వేల జనాభాపైన ఉండి మండల పరిధిలో అత్యధిక ఆదాయం కలిగి ఉండాలి. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 359 పంచాయతీలను ఇప్పటికే గుర్తించారు. ఈ పంచాయతీల కార్యదర్శులు గెజిటెడ్ హోదా కలిగి ఉంటారు. డిప్యూటీ ఎంపిడిఒలను కూడాఈ పంచాయతీలకు కార్యదర్శులుగా నియమించడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల్లో నాలుగు స్థాయిలో కార్యదర్శులుగా పనిచేస్తున్నారు. వీరితోపాటు ఆరేళ్ల క్రితం సచివాలయాల్లో ఎంపిక అయిన పంచాయతీ కార్యదర్శులను ఐదు, ఆరు కేటగిరిలో ఉంచారు. ఆరో కేటగిరి కార్యదర్శి చాలా సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్‌గా కంప్యూటర్‌కు సంబంధించిన అంశాల్లో వినియోగిస్తున్నారు. మొత్తం ఆరెంచల వ్యవస్థను నాలుగు అంచెలుగా మారుస్తున్నారు.

రద్దు కానున్న క్లస్టర్ విధానం: ఈ మార్పులతో ఇప్పటి వరకు ఉన్న గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానం రద్దు కానుంది. ప్రస్తుతం ఉన్న 7,244 క్లస్టర్ పంచాయతీల విధానాన్ని రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా ఏర్పాటు చేస్తారు. గ్రామ పంచాయతీలకు గ్రేడింగ్ విధానం కొత్తగా తీసుకొస్తున్నారు. నూతనంగా ఏర్నాటు కానున్న రూర్బన్ పంచాయతీలకు రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా గ్రేడ్–1 కార్యదర్శులను నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలు కాకుండా మిగిలిన పంచాయతీలను మూడు గ్రేడులుగా పునర్వర్గీకరణ చేస్తారు. ఈ మేరకు పంచాయతీల్లోని ఉద్యోగులు, అధికారుల పోస్టుల అప్‌గ్రేడేషన్, పునర్వ్యవస్థీకరణకు జిల్లాల నుంచి ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదనలు స్వీకరించింది. ఆయా పోస్టులకు ప్రత్యేక స్కేల్స్ నిర్ణయించింది. అదనపు ఆర్థిక భారం లేకుండా అధికారుల పేర్లు, హోదాను మార్పు చేయనున్నారు. ఇక మీదట పంచాయతీ సెక్రటరీ పోస్టు పేరును పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (పిడిఒ)గా మార్చనున్నట్లు సమాచారం, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల అప్‌గ్రేడేషన్‌లో భాగంగా 1,097 సాంక్షన్డ్ స్ట్రెంగ్త్ నుండి 359 జూనియర్ అసిస్టెంట్/జూనియర్ అసిస్టెంట్–కమ్–బిల్ కలెక్టర్ పోస్టులను సీనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ఉద్యోగోన్నతి కల్పించి రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు ఉద్యోన్నతులకు శిక్షణ తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా ఇంటర్–కేడర్ ఉద్యోగోన్నతులకు రెండు వారాల సంస్థాగత శిక్షణ, ఒక సంవత్సరం ఆన్–జాబ్ శిక్షణ అవసరమని నిర్ణయించింది. వేతన స్కేలు మార్పు లేకుండా మినిస్టీరియల్ సిబ్బందికి ఫీల్డ్ అనుభవం, ఎగ్జిక్యూటివ్ సిబ్బందికి ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ ఇస్తారు. కొత్తగా డిప్యూటీ ఎంపిడిఒలను ఎంపిక చేయనున్నారు. ఇందులో భాగంగా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఫౌండేషన్ శిక్షణ పూర్తయిన తర్వాత కనీసం మూడు సంవత్సరాల పాటు రూర్బన్ పంచాయతీల్లో పిడిఒలుగా సేవలందించాలని, గ్రామ పంచాయతీల పర్యవేక్షణలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వీరు పాటుపడాలని నిర్ణయించారు. పంచాయతీల్లో డెడికేటేడ్ ఐటి విభాగం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సర్‌ప్లస్ డిజిటల్ అసిస్టెంట్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బందిని ఉపయోగించి గ్రామ పంచాయతీ రికార్డులను, పరిపాలనా ప్రక్రియలను డిజిటలైజ్ చేయిస్తారు. వర్క్‌ఫ్లో ఆటోమేషన్, రియల్–టైమ్ పర్యవేక్షణకు ఒక డెడికేటెడ్ ఐటి విభాగాన్ని ఏర్పాటు చేయడానికి డిజిటల్ అసిస్టెంట్ల సేవలను వినియోగించుకుంటారు.

## ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్




**విజయవాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి.. అది నిజమైనదా కాదా తెలుసుకోవచ్చు. మద్యం షాపుల్లో అమ్మే ముందు బాటిళ్లను స్కాన్ చేయడం తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో పారదర్శకత పెంచి, నకిలీ మద్యం మాఫియాను నిర్మూలిస్తా యని ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ నిబంధనలు నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నారు. కొత్త రూల్స్ ప్రకారం క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి చేశారు. ప్రతి మద్యం బాటిల్‌పై జియో–ట్యాగ్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. షాపుల్లో అమ్మే ముందు ఈ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇది బాటిల్ డిస్ట్రిబ్యూషన్, తయారీ, డెస్టినేషన్ వివరాలు చూపిస్తుంది. జియో–ట్యాగింగ్ వల్ల బాటిళ్లు నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. బెల్టు దుకాణాలకు మద్యం వెళ్లదు. వినియోగదారులు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు.


# నారాయణ... నారాయణ



**నెల్లూరు,తెలంగాణ దిశ:** ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్ టాపిక్ గానే ఉంటుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ చేసినట్లుగా భావిస్తున్న 'జీరో' వ్యాఖ్యలు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తన సీటును త్యాగం చేసిన వర్మకు, జనసైనికులు, కొందరు కూటమి నాయకుల నుంచి ఇప్పటికే అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి నారాయణ వ్యాఖ్యలతో పిఠాపురం టీడీపీలో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరింది. పిఠాపురం టీడీపీలో వర్మ బలమైన నేతగా గుర్తింపు పొందారు. గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రికార్డు ఆయనకుంది. 2024 ఎన్నికల్లో కూటమి ఒప్పందంలో భాగంగా ఈ సీటు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ పదవి హామీతో వర్మ తన సీటును త్యాగం చేశారు. పవన్ కల్యాణ్ విజయంకోసం ఆయన, ఆయన అనుచరులు క్రియాశీలకంగా పని చేశారు. అయితే, ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో టీడీపీ–జనసేన శ్రేణుల మధ్య సమన్వయం లోపించింది. ముఖ్యంగా వర్మకు, ఆయన అనుచరులకు జనసైనికుల నుంచి సరైన గౌరవం దక్కలేదనే ఆరోపణలు వచ్చాయి. జనసేన నేత, పవన్ సోదరుడు నాగబాబు వంటి నాయకులు సైతం పరోక్షంగా వర్మను ఉద్దేశించి సెటైర్లు వేయడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. అధిష్ఠానం ఆదేశాలకు కట్టుబడి వర్మ మౌనం వహించినప్పటికీ, ఆయన వర్గీయుల్లో అసహనం పెరిగింది., మంత్రి నారాయణ కొందరితో మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఆడియోలో, పిఠాపురంలో కూటమిలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి ప్రస్తావిస్తూ? "వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత, మన పార్టీ నేత (వర్మ)తో వాళ్లకు (జనసైనికులకు) ఘర్షణ జరుగుతోంది. గత మూడు నాలుగు నెలల నుంచి అతన్ని (వర్మను) జీరో చేశాం" అన్నట్టుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వర్మకు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తాను చంద్రబాబు, లోకేశ్‌ల ఆదేశాల మేరకే మౌనంగా ఉన్నానని, పార్టీ బలోపేతం కోసమే ఎటువంటి విమర్శలకూ సమాధానం చెప్పడం లేదని వర్మ స్పష్టం చేశారు. "ఎవడో కర్మ అంటే నాకేంటి, ఎవడో గడ్డిపరక అంటే నాకేంటి. వర్మ అంటే ఏమిటో పిఠాపురం ప్రజానీకానికి తెలుసు" అంటూ మంత్రి నారాయణపై పరోక్షంగా సెటైర్లు వేశారు. తాను టీడీపీలో పిల్లర్ లాంటి వాడినని కూడా స్పష్టం చేశారు. వివాదం పెద్దదై, కూటమిలో ప్రకంపనలు సృష్టించడం తో మంత్రి నారాయణ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన మాట లను వక్రీకరించారని, తాను పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య ఉన్న విభేదాలను 'జీరో' చేశామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చు కున్నారు. సోషల్ మీడియాలో కట్ అండ్ పేస్ట్ చేసి ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారా యణను వర్మ కలిసి చర్చించారు. ఈ భేటీ తర్వాత వర్మ మాట్లాడుతూ.. మంత్రి నారాయణపై వస్తున్న వార్తలు అసత్య ప్రచారాలని కొట్టిపారే శారు. పేటీఎం బ్యాచ్ చేసే అసత్య ప్రచారాలను నేను పట్టించుకోనని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన సమన్వయంతోనే పనిచేస్తున్నాయని, మంత్రి నారాయణ కాకినాడ జిల్లాలో వారధిగా పనిచేస్తున్నారని వర్మప్రకటించడం గమనార్హం. మొత్తంగా, మంత్రి నారాయణ వ్యాఖ్యలు కూటమిలోని వర్గపోరును ముఖ్యంగా టీడీపీ పరిస్థితిని మరోసారి బట్టబయలు చేశాయి. వర్మ త్యాగాన్ని కొందరు నాయకులు తేలికగా తీసుకుంటున్నారనే భావన టీడీపీ శ్రేణుల్లో బలపడింది. హైకమాండ్ జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, వర్మ విషయంలో అధిష్ఠానం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి, ఆయనకు దక్కాల్సిన గౌరవం లభించకపోతే పిఠాపురం టీడీపీలో అసంతృప్తి రాజుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిణామాలు కూటమి సమన్వయానికి సవాల్‌గా నిలుస్తున్నాయి.

# 300 ఇళ్లు...350 సర్కార్ కొలువులు

**కడప,తెలంగాణ దిశ :** కడపలోని పెద్ద తండా గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. 300 ఇళ్లున్న ఈ మారుమూల తండాలో.. ఒక్కరు ఇద్దరూ కాదు.. ఏకంగా 350 మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కనీస సౌకర్యాలు లేని ప్రాంతం నుంచి వచ్చిన ఈ తండా వాసులు విద్య విలువను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారు. పేదరికాన్ని జయించి, బాగా చదువుకుని ప్రభుత్వ కొలువులు సాధించారు. ఇళ్ల కన్నా.. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగస్తులు ఉండటం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. కొన్నాళ్ల క్రితం వరకు కూడా ఊరికో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలా గొప్పగా భావించేవారు. అయితే ఇప్పుడు చాలా మంది యువత ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా కష్టపడుతున్నారు. కనుక ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే గ్రామం మాత్రం వీటన్నింటికి భిన్నం. ఇక్కడ మొత్తం ఇళ్ల సంఖ్య 300 అయితే ఉద్యోగాలు చేసే వారి సంఖ్య.. 350. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులే అధికం. అవును మీరు విన్నది నిజమే. ఇక్కడి చాలా ఇళ్లలో తప్పనిసరిగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. కొన్ని ఇండ్లలో ఇద్దరు, ముగ్గురు కూడా ఉన్నారు. మరి ఇంత మంది ప్రభుత్వ కొలువులు సాధించారంటే ఇదేదో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం, పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతం అనుకుంటే పొరపాటే. ఇదొక




మారుమూల తండా. కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉంది ఈ తండా. ఇక్కడ నుంచి కాలేజీకి వెళ్లాలంటే.. 50 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇంటికి దగ్గర్లోనే బడి ఉన్నా.. చదువుకోమంటే బద్ధకించే వారు ఎందరో ఉన్నారు. కానీ ఈ తండా వాసులు మాత్రం అలా కాదు. వారికి చదువు విలువ తెలుసు. అందుకే గ్రామంలోని చాలామంది బాగా చదువుకుని ప్రభుత్వ కొలువు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. మరి ఇంతకు ఈ తండా ఎక్కడ ఉంది అంటే.... కంభంవారిపల్లి మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ పరిధిలో ఉంది పెద్ద తండా. ఇది చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శరంగా నిలుస్తుంది. సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. వైద్యం, విద్య తండా వాసులకు అందని ద్రాక్ష. అలాంటి గ్రామం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది.

# క్వాసీమూన్.. భూమికి కొత్త అంతరిక్ష సహచరుడు

## భూమికి రెండో చంద్రుడు!

## గుర్తించిన నాసా.. 2083 వరకు మనతోనే

న్యూఢిల్లీ: భూమికి ఒక కొత్త అంతరిక్ష సహచరుడు దొరికాడు. భూమికి దీనిని రెండో చంద్రుడిగా చెప్తున్నప్పటికీ ఇది నిజమైన చంద్రుడు కాదు. అయినప్పటికీ భూమిలాగే సూర్యుడి చుట్టూ దాదాపు ఒకే కక్ష్యలో పరిభ్రమిస్తున్న అరుదైన గ్రహశకలంగా నాసా గుర్తించింది. దీనికి '2025 పీఎన్7'గా పేరు పెట్టింది. యూనివర్సిటీ ఆఫ్ హవాయి గుర్తించిన ఈ గ్రహశకలాన్ని నాసా అధికారికంగా 'క్వాసీమూన్'(పాక్షిక చంద్రుడు) గా ధ్రువీకరించింది. ఇది 18 నుంచి 36 మీటర్ల వెడల్పుతో దాదాపు ఒక చిన్న భవనం అంత ఎత్తు ఉంది. అంతరిక్ష ప్రమాణాలప్రకారం ఇది చిన్నదే అయినప్పటికీ భూమికి పొరుగునే ఉండటం విశేషం. ఇది మన చంద్రుడిలా భూమి గురుత్వాకర్షణ శక్తికి లోను కాలేదు. కాకపోతే ఒకే ట్రాక్‌పై మనతో పరుగు తీస్తున్న 'స్నేహపూర్వక రన్నర్'లా ఉందని శాస్త్రవేత్తలు పోల్చారు. సూర్యుడి చుట్టూ తిరిగేటప్పుడు ఇది భూమిని అనుసరిస్తున్నట్టు కనిపిస్తుంది. '2025 పీఎన్7' గత 60 సంవత్సరాలుగా భూమితో దాదాపు ఒకే వేగంతో, ఒకే కక్ష్యలో ప్రయాణిస్తున్నట్టు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత కక్ష్య



స్థిరంగా ఉంటే 2083 వరకు ఇది మనతోనే ఉంటుంది. ఆ తర్వాత ఇది అంతరిక్షంలోకి వెళ్లిపోయే అవకాశం ఉంది. ఇది మన భూమికి అత్యంత దగ్గరగా వచ్చినప్పుడు 40లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇది మన చంద్రుడి దూరం కంటే 10 రెట్లు ఎక్కువ. సూర్యుడు, ఇతర గ్రహాల గురుత్వాకర్షణ ప్రభావం వల్ల ఇది 1.7 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించగలదు. క్వాసీ మూన్స్ చాలా అరుదైన వి. ఇప్పటి వరకు శాస్త్రవేత్తలు కేవలం ఎనిమిదింటిని మాత్రమే గుర్తించారు. ఈ గ్రహశకలాలు గతిశీలతను, అంతరిక్షంలో భూమి గురుత్వాకర్షణ ప్రభావాన్ని తెలుసుకునేందుకు ఉపయోగపడతాయి.

# మహిళలను ఉగ్రకుట్రలోకి లాగే యత్నం

## ఉగ్రవాదంపై జైషే ఆన్‌లైన్ కోర్సులకు ప్లాన్

## పలు జాతీయ మీడియాల్లో కథనాలు

ఇస్లామాబాద్, : మహిళలను మతపరమైన ఉగ్రవాదంలోకి లాక్కొచ్చేందుకు జిహాదీ గ్రూపులు కొత్త స్కెచ్ వేస్తున్నాయి. దీంతో తమ ఉగ్రముఠాను విస్తరించాలన్న కుట్రలతో పనిచేస్తున్నట్లు సమాచారం. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకునేందుకు తొలిసారి ప్రత్యేకంగా జైషే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటుచేసినట్లు ఇటీవల నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటైన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ మహిళలకు ఉగ్రవాదంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నట్లు నిఘావర్గాలను ఉటంకిస్తూపలు ఆంగ్ల మీడియా కథనాలు తెలిపాయి. ఈ కోర్సుకు 'తౌఫత్ అల్ ముమినాత్'గా పేరు పెట్టినట్లు తెలుస్తోంది. జైషే చీఫ్ మసూద్ అజార్ చె÷–లలెళు సాదియా అజార్, సమైరా అజార్ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. కాగా మసూద్ మరో సోదరి సమైరా భర్త.. పుల్వామా ఉగ్రదాడి కుట్రదారు ఉమర్ ఫరూక్ గతంలో భారత భద్రతా దళాల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ప్రస్తుతం వీరిరువురూ మహిళా బ్రిగేడ్ సభ్యులకు ఆన్‌లైన్ కోర్సులో మతపరమైన, జిహాద్‌కు సంబంధించిన పాఠాలను బోధించనున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇతర మహిళలను కూడా ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి ఈ బ్రిగేడ్ సభ్యులు పని చేస్తున్నట్లు తెలిపాయి. ఈ మహిళ బ్రిగేడ్‌లో జైషే కమాండర్ల భార్యలతో పాటు బహవల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరీపూర్ వంటి ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలను సభ్యులుగా నియమించు కున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 8 నుంచి సెషన్లు ప్రారంభం కానున్నాయని.. ఇందులోభాగంగా ప్రతిరోజు 40నిమిషాల పాటు మసూద్ చె÷–లలెళ్లు, కమాండర్ల కుటుంబసభ్యులు మహిళలకు పాఠాలు బోధిస్తారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం మహిళా బ్రిగేడ్‌లోని సభ్యుల నుంచి కొంత మొత్తంలో విరాళాలు కూడా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త మహిళా బ్రిగేడ్ భారత్‌లో తన నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ఇటీవల నిఘా వర్గాలు హెచ్చరించాయి. సోషల్ మీడియా, ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లతో జమ్మూకశ్మీర్, యూపీ వంటి ప్రాంతాల్లో మహిళలను ఈ బ్రిగేడ్‌లో చేరేలా ఆకర్షించే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో భారత అధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం.

## బంగారం అవకతవకల కేసు..

# శబరిమల మాజీ అధికారిని కస్టడీలోకి తీసుకున్న సిట్..!

శబరిమల ఆలయ బంగారం అవకతవకలకు సంబంధించిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం మాజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మురారి బాబును కస్టడీలోకి తీసుకుంది. రాత్రి 10 గంటల ప్రాం తంలో కొట్టాయం జిల్లాలోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకు న్నారు. 2019లోనే ఆలయంలో అవకతవకలు జరిగినట్లుగా ఆరోపణ లుండగా.. ఆ సమయంలోనే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉన్నారు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ఆయనను సస్పెండ్ చేసింది.

సిట్ ఆయనను అదుపులోకి తీసుకొని తిరువనంతపురంలోని సిట్ కార్యాల యానికి తరలించారు. బంగారం ఫ్రాడ్ కేసులో సిట్ రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్‌తో పాటు పది మందిని నిందితులుగా పేర్కొంది. రెండు ఎఫ్ఐఆర్‌లలో మురారిబాబును నిందితుడిగా చేర్చింది. 2019 నుంచి 2024 వరకు జరిగిన కుట్రలో బాబు కీలక లింక్‌గా సిట్ భావిస్తున్నది. అయితే, ఈ స్కామ్ వెలుగులోకి వచ్చినప్పటి నుంచి మురారి బాబు తన పాత్ర ఉన్నట్లుగా వచ్చిన ఆరోపణలను ఖండించారు. తాను ప్రాథమిక నివేదికను మాత్రమే సమర్పించానని.. తుది ఆమోదం ఉన్నతాధికా రుల నుంచి వచ్చిందని చెప్పుకొచ్చారు. మరో వైపు సిట్ ఈ కేసులో సాక్షుల వాంగ్మూలం నమోదు చేసుంది.

# చెత్తతో కరెంట్ తయారీ



**తిరుపతి,తెలంగాణ దిశ :** తిరుపతిలో చెత్తతో కరెంటు తయారు చేసే ప్లాంట్ మళ్ళీ మొదలైంది! 2016లో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముందుకు తెచ్చింది. 33 ఎకరాల్లో 12 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో కసరత్తు చేస్తున్నారు. చెత్తను వేరు చేసి, మండించి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీనితో తిరుపతి చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు మొదలయ్యాయి. 2016లో రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ పెట్టాలని అనుకున్నారు. అప్పట్లో జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కూడా జరిగింది. కానీ స్థలం దొరక్క ఆగిపోయింది.. దీంతో ఆ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును మళ్లీ ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జులైలో ఆదేశాలు ఇచ్చింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయంలో ఆలస్యం చేయొద్దని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్ వస్తే తిరుపతిలో చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ ప్లాంట్‌లో, ముందుగా చెత్త బరువును తూకం వేస్తారు. ఆ తర్వాత, అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వంటి వాటిని వేరు చేస్తారు. మండేందుకు అనువైన చెత్తను ఒక నిల్వ కేంద్రంలో (స్టోరేజ్ పిట్) నింపుతారు. ఈ నిల్వ కేంద్రంలో ఏడు వేర్వేరు భాగాలు ఉంటాయి. ప్రతి రోజు ఒక భాగంలో చెత్తను నిల్వ చేయడం ద్వారా, దానిలోని తడి శాతాన్ని తగ్గిస్తారు . ఎనిమిదో రోజున, ఆటోమెటిక్ క్రేన్ల సహాయంతో స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను బాయిలర్‌లోకి పంపుతారు. బాయిలర్‌లో చెత్తను మండించడం వల్ల అందులోని నీరు ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్తును బాయిలర్ పక్కనే ఉన్న స్విచ్ యార్డుకు పంపిస్తారు. అక్కడి నుంచి, ఈ విద్యుత్తును ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. ఈ విధంగా, వ్యర్థాలను ఉపయోగకరమైన విద్యుత్తుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. చెత్తను వేరు చేయడం, నిల్వ చేయడం, ఆపై మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. చెత్తను బాయిలర్‌లో కాల్చినప్పుడు, వెలువడే వాయువులను ఫ్లూగ్యాస్ క్లీనింగ్ పద్ధతిలో శుద్ధి చేస్తారు. ఈ ప్రక్రియలో స్లాక్డ్ లైమ్, యాక్టివేటెడ్ కార్బన్ వంటివి వాడతారు. శుద్ధి చేసిన వాయువులను 65 మీటర్ల ఎత్తులో ఉన్న పొగగొట్టం ద్వారా బయటకు వదులుతారు. చెత్తను కాల్చగా 14 శాతం ఫ్లైయాష్ మిగులుతుంది. ఈ ఫ్లైయాష్‌తో రోజుకు 7500 ఇటుకలు తయారు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణతో పాటు, ఇటుకల తయారీకి అవసరమైన ముడిసరుకు కూడా లభిస్తుంది. కర్నూలు సభలో ఆసక్తికర సన్నివేశాలుతిరుపతి, చంద్రగిరి పరిసరాల్లో 12 మెగావాట్లతో ఈ పవర్ ప్లాంట్ ప్లాన్ చేస్తున్నారు. రోజుకు 600 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు అవసరం అవుతాయి. తిరుపతి నగరంలో పోగయ్యే చెత్త 227 మెట్రిక్ టన్నులు ఉంటుంది. ప్లాంటుకు రోజుకు 90 మెట్రిక్ టన్నుల చెత్త తరలిస్తారు.. మిగతాది తిరుపతి పరిసరాల నుంచి సేకరిస్తారు. ప్లాంటుకు రోజుకు 500 కేఎల్‌డీ నీళ్లు అవసరం అవుతాయి అంటున్నారు. మొత్తం మీద పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి.

# అమెరికాలో నో కింగ్స్ ఉద్యమం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనపై ఏడాది తిరగకుండానే అమెరికాన్లు తిరుగుబాటు షురూ చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు నుంచే సంచలన నిర్ణయాలు. అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ అందరిలో భయం సృష్టించారు. రోజురోజుకూ తన పరిధిని మించి నిర్ణయాలతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు నిత్యం భయప దుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వ్యతిరేక శక్తులు పెరుగుతున్నా యి. తన నిర్ణయమే ఫైనల్ అన్నట్లు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇదే తరుణంలో ట్రంప్ వేధింపులతో విసిగిపోయిన అమెరికన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టారు. అక్టోబర్ 18న అమెరికా అంతటా, అలాగే మిత్ర దేశాల్లోనూ 'నో కింగ్స్' పేరుతో భారీ నిరసనలు జరిగాయి. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు.. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఉద్యమంగా నిరసనకారులు పేర్కొంటున్నారు. దాదాపు 2,700 నగరాల్లో ఆందోళనలు జరగడం అమెరికా అధ్యక్షుడిపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇందులో సుమారు 70 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి ప్రేరణ.. 2016లో ప్రారంభమైన 'ఇండివైజబుల్' అనే సంస్థ నుండి వచ్చింది, ఇది మొదట ట్రంప్ అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఇప్పుడు, వేలాది సంస్థలు కలిసి ఈ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, టీచర్స్ ఫెడరేషన్, మూవ్ ఆన్ వంటి సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి. తాజాగా ఉద్యమకారులు.. ఒక కొత్త సూత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కనీసం 3.5 శాతం ప్రజలు స్థిరంగా వీధుల్లోకి దిగితే ప్రభుత్వం మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది ఎరికా చెనోవెత్, మారియా స్టీఫెన్ వంటి రాజకీయ శాస్త్రవేత్తల పరిశోధన ఆధారంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ఉద్యమానికి శాస్త్రీయ చట్టబద్ధతను ఇచ్చినా, దానికీ పరిమితులు ఉన్నట్టు నిపుణులు కూడా సూచిస్తున్నారు. ప్రజలు, స్వతంత్ర సంస్థలు ట్రంప్‌పై అనేక ఆరోపణలు చేస్తున్నారు. పాలనా తీరుపై అభ్యంతరాలు చెబుతున్నారు. వలసదారుల నిర్బంధం, బహిష్కరణను వ్యతిరేకిస్తున్నారు. రాజ్యాంగ సంస్థలపై ఆధిపత్యం చెలాయించడాన్ని నిరసిస్తున్నారు. నేషనల్ గార్డ్స్‌ను నగరాలకు నియమించడాన్ని తప్పు పడుతున్నారు. ప్రజా ధనాన్ని తన సొంత అవసరాలకు వాడుకో వడంపై మండిపడుతున్నారు.

# ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..!

**అదిలాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కాగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు



ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

# ఆర్‌టీసీలో ఆన్ కాల్ డ్రైవర్లు!

**- నియామకాలు లేకుండా దినసరి కార్మికులతో నెట్టుకొస్తున్న అధికారులు**

**- ప్రయాణికుల భద్రత గాలిలో దీపం**

**గుంటూరు,తెలంగాణ దిశ :** ఆర్‌టిసిలో గత కొన్నేళ్లుగా నియామకాలు నిలిచిపో యాయి. ఆర్‌టిసిని పబ్లిక్ రంగ సంస్థ నుంచి ప్రభుత్వం పరిధిలోకి తీసుకున్న తరువాత అభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోవడం మానేశారు. దాదాపు ఎనిమిదేళ్లుగా కొత్త బస్సులు లేవు. డ్రైవర్లు, కండక్టర్ల నియామకాల ఊసేలేదు. దీంతో ఆర్‌టిసి బస్సుల స్థానంలో అద్దె బస్సుల ఆధిపత్యం సంస్థలో పెరిగిపోతోంది. పరిమితికి మించి అద్దె బస్సులు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న సర్వీసుల్లో 30 శాతం అద్దె బస్సులు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసికి డ్రైవర్ల కొరత వెంటాడుతోంది. దీంతో రోజువారి వేతనంతో అప్పటికప్పుడు కాల్ డ్రైవర్లను నియమిస్తున్నారు. పనిచేస్తున్న డ్రైవర్లతో డబుల్ డ్యూటీలు చేయిస్తున్నారు. వారి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిసినా శాశ్వత డ్రైవర్లు డబుల్ డ్యూటీలు చేయకతప్పడం లేదు. అయినా డ్రైవర్ల కొరత అధికంగా ఉండడంతో ఆర్‌టిసిలో కాల్ డ్రైవర్ల నియామకం గత కొంతకాలంగా కొనసాగుతోంది. లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు నడుపుకునే వారిని ఆహ్వానిస్తున్నారు. వారికి ఆర్‌టిసి బస్సులు అప్పగిస్తున్నారు. 50 నుంచి 70 మంది వరకు ప్రయాణించే ప్రయాణికుల భద్రతను ఫణంగా పెట్టి తాత్కాలిక ప్రాతిపదికన ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు మీడియాకు ప్రకటనలు ఇస్తున్నారు. గత కొన్ని రోజులుగా గుంటూరు, పల్నాడు జిల్లాలోని వివిధ డిపోల నుంచి ఈ తరహా ప్రకటనలు ఎక్కువగా వస్తున్నాయి. వీటిపై పేపర్లకు, టివిలకు అధికారిక ప్రకటనలు ఇవ్వడం లేదు. కేవలం ప్రెస్‌నోట్ తరహా ప్రకటనలు మాత్రమే ఇస్తున్నారు. తాజాగా నర్సరావుపేట



డిపో మేనేజరు ప్రకటనలో 'ఆర్‌టిసిలో ఆన్ కాల్ డ్రైవర్లుగా చేసేందుకు అప్లికేషన్లు తీసుకొంటున్నాం. డ్రైవర్‌గా చేరేందుకు 8వ తరగతి చదవి ఉండాలి. హెవీ వెహికల్ లైసెన్సు వచ్చి ఒకటిన్నర సంవత్సరం పూర్తయి ఉండాలి. ఎపిఎస్‌ఆర్‌టిసి నిబంధనల ప్రకారం డ్రైవింగ్ చేసిన వారికి ప్రతి రోజు రూ.800 జీతం. 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది. అర్హతలు ఉన్నవారు ఫోన్ నెంబర్ చేసి వివరాలు తెలియజే యాలి'. అని ఉంది. వీరిని ఎప్పుడు అవసరమైతే అప్పుడు వినియోగిం చుకోవడం, ఆ తరువాత వారిని తొలగించడం పరిపాటిగా మారింది. తాత్కాలిక ప్రాతిపదికన దినసరి వేతనంతో గత కొన్ని నెలలుగా ఈ నియామకాలు కొనసాగుతున్నాయి.

కండక్టర్లు లేకుండా డ్రైవర్లకు టిమ్‌లు ఇచ్చి బస్సులను నడపడం, అలాగే నాన్ స్టాప్ బస్సులను పెంచి రూ.7 వేల నుంచి రూ.8 వేల వేతనంతో యువతీ యువకులతో రోజు కనీసం పది సర్వీసులకు టిక్కెట్లు కొట్టించడం గత కొంత కాలంగా ఆర్‌టిసిలో కొనసాగుతోంది. గ్యారేజిల్లో కూడా తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగులతోనే మరమ్మతులు చేయిస్తున్నారు. నియామకాలు లేకుండా తాత్కాలిక వేతనాలతో ప్రగతి రథ చక్రాన్ని నడుపుతున్నారు.

# బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్‌ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారం రాత్రి వరకు అవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సులో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్‌కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. దీనిలో మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4క్రెడిట్లకు మినహాయింపును ఇచ్చారు. అంటే 164లో160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవ చ్చు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సునుంచి బయటికి వెళ్లాలని అనుకుంటేఅవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్? బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల (మూక్స్)ను స్టూడెంట్స్? ముందస్తుగానే పూర్తి చేసుకునే అవకాశం ఇచ్చారు. పర్యావరణశాస్త్రం, భారతీయ జ్ఞాన పద్ధతులు, భారత రాజ్యాంగం కోర్సులకు క్రెడిట్ ఇస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒక సెమిస్టర్ ఎగ్జామ్? రాయలేకపోయిన స్టూడెంట్స్? తిరిగి పరీక్ష రాసుకునేందుకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ప్రవేశపెట్టనున్నారు.ప్రతి కోర్సులో మైనర్ ప్రోగ్రామ్‌లు జత చేశారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం నుంచే పరిశ్రమల స్థాపన దిశగా స్టూడెంట్స్?ను ప్రోత్సహించేలా స్టార్టప్‌లతో పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. గణిత ప్రయోగశాలలు సైతం ఏర్పాటు చేయనున్నారు.

**విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం:**

తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల హైదరాబాద్?లోని జేఎన్?టీ యూనివర్సిటీ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది.జర్మనీలో ఇంజినీరింగ్, ఎం.ఎస్.చేయడానికి, డ్యూయల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్? ఇంజినీరింగ్ కోర్సులను అందించేందుకు జర్మనీలోని రెండు విశ్వవిద్యాలయాలతో జేఎన్‌టీయూ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు.బాడెన్ ఊటెన్ బర్గ్‌లోని కేఎఫ్‌ఆర్ యూనివర్సిటీ, హాసెన్ రాష్ట్రంలోని కాసెల్ యూనివర్సిటీ ప్రతినిధులతో జేఎన్టీయూ ఉపకులపతిటి.కిషన్ కుమార్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇంజినీరింగ్,ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు జేఈఈమెయిన్స్,ఎప్‌సెట్‌లలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు, సీబీఎస్‌సీ 12వ తరగతిలో అత్యుత్తమ జీపీఏ కలిగిన విద్యార్థులే అర్హులని రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు ఈ మేరకు వెల్లడించారు.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..

**వరంగల్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయిం చారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్‌ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించనున్నట్లు తెలుస్తోంది.నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం,తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూ నాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌అధికారులను ఆదేశించారు.

# వారసత్వంలో ప్రాచీన సాంస్కృతిక

**-నేతన్నలను వెలుగులోకి తెచ్చిన కవులు, రచయితలు**

**-దేశంలో రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత**



భారతదేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే పేరెన్నికగన్నది. ఇది మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నేతన్నల జీవితాల్లోని వ్యథలను కథలు, నవలలు, సినిమాలు వెలుగులోకి తెచ్చిన దృష్టాంతాలు చాలానే వున్నాయి. సమాజంలోని చేనేత వృత్తి జీవితాలను స్థితిగతులను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా బలపడుతున్న స్థితిని 'ముత్యాల పందిరి' నవలలో పోరంకి దక్షిణామూర్తి మన కళ్లకు కడతారు. అలాగే 'మల్లేశం' సినిమాలో చేనేత జీవితాలకు అద్దం పడుతుంది. 'సచ్చేదాక సగం గుంత%ొ% సచ్చినంక నిండు గుంత' వంటి సామెతలు చేనేత జీవిత అనుభవాల నుంచి వచ్చినవే. చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా.. చేనేత మగ్గాలను మరమగ్గాలు మింగేశాయి. ఈ మర మగ్గాలను ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. చేనేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. 'కుమ్మరి వామిలో తుమ్మలు మొలిసెను/ కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను/ పెద్ద బాడిస మొద్దు బారినది/ సాలెల మగ్గం సడుగులిరిగినది/ చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోన/ అయ్యో గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలోన' అంటాడు కవి గోరటి వెంకన్న. అనేక చేతివృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురునిలిచి పోరాడుతోంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి, ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన దేశంలో నేతన్నల జీవితం.. కష్టాలు, కన్నీళ్ల కలబోతగా మారింది.

రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత: దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత. భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందించే ఈ రంగంలో 70 శాతం పైగా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మహిళలే. కాబట్టి, మహిళా సాధికారతలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాలం చెల్లిన రంగంగా భావిస్తూ.. వాటి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో ఈ రంగం నానాటికీ క్షీణదశకు చేరుకుంటోంది. ఈ క్రమంలోనే చేనేత కార్మికుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. అధికశాతం చేనేత కార్మికులు తమ నివాసాల్లోనో, చేనేత సహకార సంఘాల్లోనో పనిచేస్తున్నారు. చేనేత రంగ విశిష్టతను తెలియజేస్తూ%ొ%ప్రతి యేడాది ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' జరుపుతున్నారు. 1905లో కలకత్తాలో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ఈ రోజును ఎంచుకున్నారు. 'చేనేతకు మద్దతు ఇవ్వండి, మన సంప్రదాయాన్ని కాపాడండి' అనే థీమ్‌తో గతేడాది ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. చేనేత రంగం విశిష్టతను తెలియజేస్తూ కార్మికుల గౌరవాన్ని ప్రతిబింబించేలా జాతీయస్థాయిలో ఏటా చేనేత కార్మికులకు 'సంత్‌కబీర్' అవార్డులను అందిస్తున్నారు. ఒకవైపు సింథటిక్ బట్టలు ఆధునిక వస్త్ర పరిశ్రమను ఆక్రమించుకుంటున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో మన చేనేత వారసత్వాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రభుత్వాలు ఎంతవరకు పరిరక్షిస్తున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది.


చేనేత రంగంలో బలపడాలి: వాస్తవానికి, చేనేత రంగంలో బలపడాలంటే అరకొర ప్రోత్సాహకాల వల్లనో, జాతీయస్థాయిలో ఇచ్చే అవార్డుల వల్లనో అయ్యేపని కాదు. సగటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఈ రంగం నూలు కొనుగోలు నుంచి బట్ట అమ్మకం వరకు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో బందీగా వుంది. ఈ గుత్తాధిపత్యమే నేతన్నల జీవితాలను బలి తీసుకుంటోంది. ఈ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాలి. చేనేత కార్మికుల పొట్ట నింపేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. చేనేతకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. కానీ, 'పుండు ఒక చోట అయితే%ొ% మందు మరోచోట రాస్తున్నారు' ఈ వైఖరి సరైంది కాదు. బనారసి పట్టుచీరల నుంచి పష్మీనా శాలువాల వరకూ గొప్ప వైవిధ్యం వుంది మన చేనేత ఉత్పత్తుల్లో. ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాలి. ప్రభుత్వాల దృష్టి మారాలి. ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా బట్టల తయారీకి అవసరమైన నూలు రాయితీతో అందించడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. తద్వారా కార్మికుల సంక్షేమానికి బాటలు వేయాలి.

## వైద్య చరిత్రలోనే అరుదైన అద్భుతం

### 30 ఏళ్లకు శిశువుగా మారిన పిండం..

సాధారణంగా సహజంగా సంతానం కలగని దంపతులు తల్లిదండ్రులుగా మారాలనుకుంటే, ఐవీఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) విధానాన్ని ఆశ్రయిస్తారు. ఈ ప్రక్రియలో భార్య అండాలు, భర్త వీర్యకణాలతో ప్రయోగశాలలో ఫలదీకరణ చేసి ఏర్పడిన పిండాన్ని గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. కొన్ని సందర్భాల్లో, పిండాన్ని వెంటనే ప్రవేశపెట్టకుండా దీర్ఘకాలిక భద్రత కోసం ప్రత్యేకమైన విధానంతో శీతలీకరిస్తారు. సాంకేతికంగా వీటిని సంవత్సరాల పాటు నిల్వచేయడం సాధ్యమే. దీనిని క్రయోప్రిజర్వేషన్ అంటారు.ఈ విధానం ద్వారా పిండాలను -196 డిగ్రీల సెల్సియస్ వద్ద ద్రవ నత్రజనంలో నిల్వ చేస్తారు. సాంకేతికంగా పిండాలను పదేళ్లకుపైగా, ఎలాంటి నష్టమూ లేకుండా భద్రంగా నిల్వ చేయడం సాధ్యమే. కొన్ని సందర్భాల్లో, 20-30 ఏళ్లపాటు కూడా విజయవంతంగా నిల్వ చేసిన ఉదంతాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే తాజాగా అమెరికాలో ఓ అద్భుతమైన ఘటన జరిగింది. దాదాపు 30 సంవత్సరా లుగా శీతలీకరించబడి ఉన్న ఓ పిండం మగ శిశువుగా జన్మించిందిఒహా యోకు చెందిన లిండ్సే, టిమ్ పియర్స్ అనే దంపతులు, ఏడేళ్లుగా సంతానం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో పిండ దత్తత వైపు అడుగులు వేశారు. 1994లో లిండా ఆర్చర్డ్ అనే మహిళ ఐవీఎఫ్ ద్వారా నాలుగు పిండాలను రూపొందించగా, ఒకటి ఆమెకు సంతానం ఇచ్చింది. మిగిలిన మూడింటిని ఆమె సుదీర్ఘకాలం వరకు సురక్షితంగా నిల్వ చేశారు. వాటిని పరిశోధనకు లేదా ఇతరులకు దానం చేయడానికి నిరాకరించారు. కొన్నాళ్ల తర్వాత ఒక క్రిస్టియన్ పిండ దత్తత కేంద్రం.. వాటి బాధ్యతను స్వీకరించింది. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అమెరికాలోనే ఉండే వివాహిత, శ్వేతజాతి క్రిస్టియన్ జంటకు ఆ పిండాలను ఇవ్వాలని ఆర్చర్డ్ నిర్దేశించారు. ఈ షరతులు లిండ్సే, టిమ్ జంటకు సరిపోలాయి.

# డెంగీ బాధితుల్లో.. గుండె వైఫల్య ముప్పు ఎక్కువే



### సీఎల్ఎస్ కారణంగా అధిక ప్రమాదం

### 350 మంది రోగులపై ప్రభుత్వ వైద్యుల అధ్యయనం

హైదరాబాద్: డెంగీ రోగుల్లో క్యాపిలరీ లీకేజ్ సిండ్రోమ్(సీఎల్ఎస్) అంటే రక్తంలోని ప్లాస్మా లీకేజీ కారణంగా గుండె వైఫల్య ముప్పు ఎక్కువ అని తేలింది. మొత్తం 350 మంది రోగులపై అధ్యయనం చేయగా... సీఎల్ఎస్ కారణంగా 44 మంది(12.5 శాతం)లో గుండె వైఫల్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ అధ్యయనం 2023 ఫిబ్రవరి నుంచి 2025 వరకు ఏపీలోని శ్రీకాకుళం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో నిర్వహించారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ చరణ్ తేజ, డాక్టర్ సౌమ్యరెడ్డి ఎనుగోలు, శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి పైడి శ్రీవత్సం, వైజాగ్ ఆంధ్ర మెడికల్ కాలేజీ నుంచి పైడి పూర్ణచంద్, కర్ణాటక గడగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుంచి డాక్టర్ అరవింద్ సాయిరెడ్డి ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. డెంగీ తగ్గుతున్న సమయంలోనే అప్రమత్తత అవసరం..డెంగీ రోగులకు హెమటోక్రిట్, సీరమ్ ఆల్బ్యూమిన్, ఎన్-ప్రొబీఎన్‌పీ, ట్రొపొనిన్, ఈసీజీ, ఈకోకార్డియోగ్రఫీ, ఛాతీ ఎక్స్‌రే వంటి పరీక్షలు నిర్వహించడం వల్ల గుండె వైఫల్య ప్రమాదం ఎక్కువ ఉన్నట్లు గుర్తించారు. డెంగీ సోకి జ్వరం తగ్గుతున్న సమయంలోనే ఎక్కువ అప్రమత్తత అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఈ సమయంలో ప్లేట్‌లెట్లు పడిపోవడం, ప్లాస్మా లీకేజీ అయి బీపీ పడిపోయి..ఎక్కువ మందిలో మెదడు, కాలేయం, గుండె వైఫల్య ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ప్లాస్మా లీకేజీ కారణంగా రక్తం చిక్కబడి అవయవా లకు సరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా వాటి పనితీరుపై తీవ్ర ప్రభా వం పడుతుంది. ఇందులో భాగంగానే గుండెపై ఎక్కువ ముప్పు కన్పిస్తుందని తాజా అధ్యయనం ద్వారా స్పష్టమైంది. ఈ అధ్యయనంలో గుండె పంపింగ్ సామర్థ్యం 28 శాతం తగ్గినట్లు గుర్తించడమే కాకుండా...మయోకార్డిటిస్‌తో పాటు గుండె లయలో తేడాలు గుర్తించారు. ఇవి తీవ్రమైన గుండె వైఫల్యానికి సూచన అని వైద్యులు వివరించారు. ఈ నేపథ్యంలో సీఎల్ఎస్ ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే అప్రమత్తం కావాలన్నారు. డెంగీలో తీవ్రమైన కడుపు నొప్పి, కాళ్ల వాపు, కళ్ల కింద నీళ్లు చేరడం, వాంతులు లాంటి లక్షణాలు కన్పిస్తే ప్లాస్మా లీకేజీగా గుర్తించాలి. గుండె వైఫల్యాన్ని సూచించే పలు బయో మార్కర్ పరీక్షల ద్వారా పరిస్థితిని అంచనా వేసి ముందే చికిత్స అందించవచ్చని అధ్యయనం ద్వారా వివరించారు.

# కష్టాల్లో పౌల్ట్రీ పరిశ్రమ.. సమస్యల్లో పెంపకందారులు

రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగంగా ఉంటూ ఉపాధి, ఆదాయాలపరంగా పెద్దదైన కోళ్ల పెంపకం పరిశ్రమ.. పెను సమస్యలను ఎదుర్కొంటోందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్), పౌల్ట్రీ పరిశోధన డైరెక్టరేట్ (డీపీఆర్) అధ్యయనంలో వెల్లడైంది. వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు, వైద్య సిబ్బంది కొరత ఉందని, టీకాలు తగినన్ని అందుబాటులో లేవని గుర్తించింది. గుడ్లు, చికెన్ ధరలలో అస్థిరత్వం ఈ రంగం ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారినట్టు డీపీఆర్ తాజా నివేదికను విడుదల చేసింది. దేశీయంగా కోళ్లు, గుడ్ల ఉత్పత్తి, మాంసం లభ్యతలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని డీపీఆర్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఇక్కడ 5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొంది. దేశంలోని కోళ్లలో రాష్ట్రంలోనే 9.39 శాతం ఉన్నాయి. రోజుకు 1,397.2 టన్నుల చికెన్ ఉత్పత్తి అవుతుండగా.. సగటున 5.04 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నట్టు తేలింది. అయితే వాణిజ్య కోళ్ల పెంపకం ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ విధానాలతో కొనసాగుతుండగా.. నాటుకోళ్ల పెంపకం అసంఘటితంగా ఉన్నట్టు వెల్లడించింది. నిర్వహణలోనూ సంరక్షణ, మార్కెటింగ్ సమస్యలు ఎదురవుతున్నట్టు అధ్యయనం గుర్తించింది. రాష్ట్రంలో దాణా, పోషక విలువల పరిశీలన, పోషకాహార లోపాన్ని గుర్తించడానికి అవసరమైన ప్రయోగశాలలు సైతం అందుబాటులో లేవన్నది. నాటుకోళ్ల ఉత్పత్తి లాభదాయకమైనప్పటికీ వాటి సంరక్షణ సమస్యగా మారింది.

వీటిని పెంచే ప్రాంతాలలో కుకలు, పిల్లులు, ఇతరత్రా జంతువుల వల్ల రైతులు పెంపకానికి వెనకాడుతున్నారు. పైగా వీటి గుడ్ల నిల్వకు శీతల గిడ్డంగుల సౌకర్యం లేక పెంపకందారులు ఎప్పటికప్పుడు వాటిని విక్రయిస్తున్నారు. అలాగే మొకజొన్న, సోయా వంటి దాణా ధరలు పెరగడంతో పెంపకం భారంగా మారింది. మార్కెట్ సైతం లాభసాటిగా లేదని వాపోతున్నారు. ఈ సవాళ్లను అధిగమించి, స్థిరమైన వృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ ఇండస్ట్రీకి తగినంత ప్రోత్సాహకాలు ఇవ్వాలని డీపీఆర్ శాస్త్రవేత్తలు రాజ్‌కుమార్, విజయ్‌కుమార్‌లు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# మీకు ఈ నట్స్ గురించి తెలుసా..?

## రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు..!



బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడామనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి.

ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.


జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..:టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థనుఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతోమలబద్దకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

గుండె సంరక్షణకు..: టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది.

ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.


డయాబెటిస్ ఉంటే..: టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# ఆశాదీపం



రామాపురం అనే చిన్న పల్లెటూరిలో, కష్టపడి పనిచేసే రాముడు అనే రైతు ఉన్నాడు. అతని ఊరికి నీటి సమస్య ఉంది. అక్కడి పంట నేలంతా వర్షాలు సరిగా కురవక, ఎండిపోయి బీటలు వారేది. పొలాలు పచ్చబడక, రైతులు కన్నీరు పెట్టేవారు. రాముడికి శుభోద్ అనే పదేళ్ల కొడుకు ఉన్నాడు. శుభోద్ చిన్నవాడే అయినా, ఊరి కష్టాన్ని అర్థం చేసుకునేంత సున్నితమైన మనసున్నవాడు. వర్షం పడినప్పుడల్లా, ఇంటి పైకప్పుల నుంచి కారిపోయే నీటిని చూసి, 'అయ్యో, ఇంత నీరు వృథాగా పోతోందే!' అని బాధపడేవాడు. ఒక రోజు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. తన పెంకుటింటి పైనుండి నీరు పెద్ద ధారల్లా కిందకు దూకుతోంది. శుభోద్ ఆ ధారను చూస్తూ ఉండగా, మెరుపులాంటి ఆలోచన ఒకటి అతని మదిలో మెరిసింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్లి 'నాన్నా! మన ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని ఒక గుంట తవ్వి అందులో నిల్వ పెట్టుకుంటే బాగుంటుంది కదా?' అని చెప్పాడు. మరుసటి రోజే, తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి పని మొదలుపెట్టారు. ఇంటి పక్కన పెద్ద గుంట తవ్వారు. నీటిని గుంటలోకి మళ్ళించడానికి కొన్ని పాత పైపులను, పెంకులను ఉపయోగించి ఒక చిన్న కాలువను నిర్మించారు. ఆ రోజు రాత్రే మళ్ళీ భారీ వర్షం కురిసింది. తెల్లారి ఉదయం లేచి చూస్తే, వారి శ్రమకు తగ్గ ఫలితం కనిపించింది. గుంట వర్షపు నీటితో నిండి, ఉంది. ఈ విషయం క్రమంగా ఊరంతా పాకింది. శుభోద్ ఆలోచనను విని గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. ప్రతి ఇంట్లోనూ గుంటలు తవ్వి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. కొద్ది కాలంలోనే రామాపురం నీటి సమస్య నుంచి పూర్తిగా బయటపడింది. ఎండిన పొలాలు పచ్చ బడ్డాయి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వికసిం చాయి. శుభోద్ చిన్న ఆలోచన రామపురం ప్రజల జీవితాలలో కొత్త వెలుగు నింపింది.

# థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో థైరాయిడ్ ప్రధానమైంది. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే అనేక కాంప్లికేషన్స్ ఎదురవుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉన్నట్లుగా తెలిసిన తర్వాత డాక్టరు సూచనలు పాటించటం ముఖ్యం. మందుల వాడకం, తినే ఆహారం విషయంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించటం అత్యుత్తమం. అందుకే ఒత్తిడులకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ కొంత సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. థైరాయిడ్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

శరీర జీవక్రియలన్నీ సక్రమంగా జరగాలంటే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయాలి. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుంటాయి. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ%ా% ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. శరీరం శక్తిని వినియోగించుకునేందుకు, వెచ్చగా ఉండేందుకు, మెదడు, గుండె, కండరాలు, ఇతర అవయవాలు సక్రమంగా పని చేసేందుకు అవసరమైన హార్మోన్లను ఈ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అయోడిన్ లోపం, ఆటో ఇమ్యూనిటీ కారణంగా థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడ థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.

శరీర విధులపై ప్రభావం: థైరాయిడ్ గ్రంథి మెడ మధ్య స్వరపేటిక క్రింద భాగాన, కాలర్ ఎముక పైన సీతాకోక చిలుకను పోలిన ఆకారంలో ఉంటుంది. శరీరం పనితీరుకు అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల కారణంగానే మానవ శరీరంలో జీవక్రియలు, అభివృద్ధి సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా సమస్య ఏర్పడితే అది మొత్తం శరీర విధులను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ వ్యాధి ఒక దీర్ఘ కాలిక సమస్య. ఈ వ్యాధితో బాధపడే వారు అనేక ఆరోగ్య సమస్యలను (హృదయ స్పందన రేటు, మానసిక స్థితి, శరీరంలో శక్తి స్థాయిలు, జీవక్రియలు, ఎముకల ఆరోగ్యం, గర్భధారణ, శరీర ఉష్ణోగ్రత, కొవ్వు నియంత్రణ) ఎదుర్కోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ వ్యాధి అనేది లింగం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. అయితే ఈ సమస్య మగవారి కంటే ఆడవారిలోనే దాదాపు రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది.

డిఎస్‌హెచ్‌తో నిర్ధారణ: థైరాయిడ్ గ్రంధి ముఖ్యంగా రెండు ప్రధాన హార్మోన్లను థైరాక్సిన్ (టి-4), ట్రైయోడోథైరోనిన్ (టి-3)ని తయారు చేస్తుంది. టి 3, టి 4 హార్మోన్లు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించిన హార్మోన్లు. ఈ హార్మోన్లు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తాయి. టి3, టి 4 తయారీకి టిఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో టి 3, టి 4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి టిఎస్‌హెచ్ విడుదల అవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్థాయిని తెలుసుకోవడానికి టిఎస్‌హెచ్ పరీక్ష నిర్వహిస్తారు. టిఎస్‌హెచ్ సాధారణ స్థాయి పిఐయు/ ఎంల్ 0.35-5.50 సిఎల్ఐఎ వరకూ టిఎస్‌హెచ్ ఉంటుంది. 5.5 దాటితే టిఎస్‌హెచ్ స్థాయిని హైపోథైరాయిడ్‌గా పరిగణిస్తారు. అదేవిధంగా టిఎస్‌హెచ్ స్థాయి 0.4 ఎం యు/ ఎల్‌కంటే తక్కువగా ఉంటే హైపర్ థైరాయిడ్‌గా పరిగణిస్తారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి: శరీరంలో థైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు 'హైపర్ థైరాయిడిజం', అదేవిధంగా థైరాయిడ్ హార్మోన్ తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయినప్పుడు 'హైపోథైరాయిడిజం' సమస్యల భారిన పడతారు.

డాక్టర్‌ను సంప్రదించటం మేలు: థైరాయిడ్ గ్రంథిలో వాపు లేదా అసౌకర్యంగా ఉన్నట్లు అయితే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ఒకవేళ రక్త పరీక్షలో బాగున్నప్పటికీ గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా మేరకు వెంటనే గొంతు స్కాన్ చేయించడం వంటివి చేయాలి. అవసరమైతే ఆ వాపుకు (ఎఫ్ఎన్ఎసి) పరీక్ష వంటివి కూడా తప్పక చేయించాలి. కుటుంబంలో గాయిటర్ లాంటి థైరాయిడ్ జబ్బు ఉన్నవాళ్లు అతిగా ఫ్రైడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, సోయా ఉత్పత్తి ఆహారం, క్యాబేజీ తినడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. తగినంతగా అయోడిన్, థైరాయిడ్ హార్మోన్‌ను కలిగి ఉండడం (థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి కావడానికి అయోడిన్ ఎంతో అవసరం. ఆహారంలో అయోడిన్ తగినంత లేకపోతే థైరాయిడ్ హార్మోన్ అనేది అవసరమైనంత విడుదల కాదు, దీంతో థైరాయిడ్ గ్లాండ్ కూడా వాపుకు గురవుతుంది). థైరాయిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది కావున ప్రొటీన్స్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న వారు శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. డాక్టర్ సూచనల మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒత్తిడి, ఆందోళనలను అదుపులో ఉంచుకోవాలి. వైద్యులు సిఫారసు చేసిన ట్యాబ్లెట్లను ప్రతి రోజూ క్రమం తప్పకుండా వేసుకోవాలి. థైరాయిడ్ టాబ్లెట్ వేసుకున్నాక ఇతర టాబ్లెట్స్ వేసుకోకూడదు.



# పేపర్ బ్యాగ్ తయారీతో భారీగా ఆదాయాలు

రోజులు మారుతున్నాయి, మారిన కాలానికి అనుగుణంగా వ్యాపార ఆలోచనల్లోనూ మార్పులు వస్తున్నాయి. మార్కెట్ అవసరాలతో పాటు, మార్కెట్లో ట్రెండీ బిజినెస్‌ను స్టార్ట్ చేయడం వల్ల భారీగా లాభాలు ఆర్జించవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్లాస్టిక్స్ వినియోగాన్ని భారీగా తగ్గిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్లాస్టిక్ కవర్స్‌పై నిషేధం విధించారు. ఈ క్రమంలోనే పేపర్ బ్యాగ్‌లకు డిమాండ్ పెరుగుతోంది. చిన్న చిన్న దుకాణాలు మొదలు, పెద్ద పెద్ద షాపుల వరకు పేపర్ బ్యాగులను ఉపయోగిస్తున్నారు. ఈ పేపర్ బ్యాగుల తయారీ వ్యాపారాన్ని ప్రారంభిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చు. ఇంతకీ పేపర్ బ్యాగ్‌ల తయారీకి ఎంత ఖర్చు అవుతుంది.? లాభాలు ఎలా ఉంటాయన్న వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా పేపర్ బ్యాగ్ తయారీ పరిశ్రమను ప్రారంభించాలంటే ముఖ్యంగా మూడు మిషన్స్ కావాలి. వీటిలో ఒకటి.. పేపర్ బ్యాగ్ మేకింగ్ మిషన్. ఇందులో విత్ ప్రింట్ కూడా ఉంటుంది. కస్టమర్స్ అవసరాలకు అనుగుణంగా ప్రింట్ చేయొచ్చు.

# లోన్ యాప్‌ల ఆగడాలు – పరిష్కారం!




నేటి ఆధునిక కాలంలో డిజిటల్ అక్షరాస్యత పెరగడం ఆహ్వానించదగిన పరిణామమే. దేశంలోని 145 కోట్ల మంది జనాభాలో దాదాపు 115 కోట్ల మంది మొబైల్ యూనిట్లను ఉపయోగిస్తున్నారు. ఒక విధంగా చూస్తే, మొబైల్ వినియోగం తప్పనిసరిగా మారింది. వయస్సు, వృత్తితో సంబంధం లేకుండా, ఇది దైనందిన జీవితంలో అంతార్భాగమైంది. దీనినొక ఆవకాశంగా తీసుకొని, అనేక వాణిజ్య, వ్యాపార సంస్థలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, వంచించడానికి ప్రయత్నిస్తున్నాయి. క్రమేపీ ఈ మొబైల్ సేవల బాధితులు పెరిగిపోతున్నారు.

ఈ సందర్భంలో మొబైల్ సేవలను ఉపయోగించి రుణాలు మంజూరు చేసే సంస్థలు వందలు, వేలుగా పుట్టుకొచ్చాయి. కోరిన తక్షణమే రుణాన్ని మంజూరు చేసే సదుపాయాన్ని ఈ సంస్థలు అందిస్తున్నాయి. దీని మాటున అర్హతా ప్రమాణాలు పాటించకుండా, రుణాలు మంజూరు చేయడం, విపరీతమైన వడ్డీని విధించడం, రుణ వసూళ్లకు నేరపూరితమైన పద్ధతులను పాటించడం, భౌతికంగాను, మానసికంగాను వేధించడం, చివరకు రుణగ్రస్థులు ఆత్మహత్య చేసుకొనే వరకు పీడించడం వంటివి వెలుగులోకి వస్తున్నాయి. ఈ విషయాలపై అవగాహన కల్పించడం కోసం 'అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం' (ఐద్వా) ఇటీవల (జులై 2025) బాధితులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. బాధితుల గాథలను వింటే ఇదొక సామాజిక సమస్యగా మారిందని తెలుస్తుంది. మొబైల్ యాప్‌ల ద్వారా రుణం అందించే ఈ సంస్థలు ముఖ్యంగా 'యవత'పై దృష్టి సారించి, వారిని ప్రలోభ పెడుతూ రుణం, వడ్డీ వసూళ్లకుగాను వారి తల్లిదండ్రులను, కుటుంబీకులను, స్నేహితులను, ఇతరులను అనేక వేధింపులకు గురిచేస్తున్నట్లు బాధితులు మొరపెట్టుకున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఇంటి తలుపులు తట్టడం, అసభ్య పదజాలంతో దూషించడం, సామాజికంగా వారి స్థాయిని హీన పరచే విధంగా ప్రవర్తించడం వెలుగులోకి వచ్చాయి. ఆయా సందర్భాలలో పోలీసుల జోక్యం నామమాత్రంగా ఉంటున్నది.

భారతదేశంలో ఏదైనా సంస్థ డిపాజిట్లు సేకరించడం, రుణాలను మంజూరు చేయడం వంటి ఆర్థిక కార్యకలాపాలను నిర్వర్తించాలంటే రిజర్వు బ్యాంకు అనుమతి తప్పనిసరి. ఆవిధంగా అనుమతి పొంది డిజిటల్ రూపంలో యాప్‌ల ద్వారా రుణాలను మంజూరు చేసే అనుమతి జులై 2025 నాటికి సుమారుగా 1600 సంస్థలకు ఉన్నది. రిజర్వుబ్యాంకు వీటిని డిజిటల్ లెండింగ్ యాప్స్ (డి.ఎల్.ఎ లు)గా పిలుస్తుంది. రిజర్వుబాంకు అనుమతి లేకుండా ఈ కార్యకలాపాలను నిర్వహిస్తున్న సంస్థలు అనేకం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఉదాహరణకు %-% అభిషేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్ దాందాపు 40 డొల్ల కంపెనీల ద్వారా 750 కోట్ల రూపాయల రుణ వ్యాపారం చేశాడని, ఆపైన అతను అరెస్టయ్యాడని తెలుస్తున్నది. ఈ విధంగా నకిలీ రుణ యాప్‌లను నిర్వహిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకొనే విషయంగా రిజర్వు బాంకు ఎప్పటికప్పుడు వాటిని నిషేధిస్తూ, వాటి వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నది. రిజర్వు బాంకు సమాచారం ప్రకారం 2022-2024 మధ్య కాలంలో దాదాపు 600 వరకు ఇటువంటి నకిలీ సంస్థలు యాప్‌ల ద్వారా కార్యకలాపాలను నిర్వర్తించినట్లు గుర్తించింది. వాటిపై చట్టపరమైన చర్య తీసుకొంటున్నది. అయితే అనేక రూపాలలో ఈ యాప్‌లు, సంస్థలు పుట్టుకొస్తున్నాయి. దీనిని ఆర్థిక, సైబర్ నేరంగా పరిగణించాలి. తమకు అందుతున్న ఫిర్యాదు ఆధారంగా మోసపూరిత, నకిలీ యాప్‌లను తమ యాప్ స్టోర్‌ల నుండి తొలగిస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ, నకిలీ రుణదాతలు ఏదో ఒక రూపంలో మరలా ప్రత్యక్షమవుతూనే ఉన్నారు. అంతకంతకు పెరిగిపోతున్న ఈ రుణ యాప్‌ల ఆగడాలను అరికట్టేందుకుగాను రిజర్వు బ్యాంకు 2025 మే 8న కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుంటున్న వారందరూ వీటిని క్షుణ్ణంగా తెలుసుకోవాలి. వీటిని దృష్టిలో వుంచుకొని, తగిన జాగ్రత్తలు తీసుకొనేలా ఏయే అంశాలను గమనించాలో తెలుసుకొందాం. ముందుగా రుణం పొందాలనుకుంటున్న కంపెనీ యాప్‌ను ఎవరు నిర్వహిస్తున్నారో గమనించాలి. అలాగే ఆ యాప్ ఏ స్టోర్‌లో వుందో చూడాలి. ఈ యాప్ గురించి తెలుసుకోవడానికి, వారిపై ఏవైనా ఫిర్యాదులు ఉన్నాయా అన్న విషయం తెలుసుకోవడానికి, ఆ యాప్‌కు ఆతిథ్యం (హోస్ట్) చేస్తున్న కంపెనీకి ఈ మెయిల్ పెట్టవచ్చు. అయితే రుణం తీసుకొనే తొందరలో చాలా మంది ఈ పని చేయరు. ఆ తరువాత వడ్డీకి సంబంధించి పూర్తి అవగాహన ఉండాలి. ఈ కంపెనీలు అధిక వడ్డీని వసూలు చేయడమనేది పరిపాటి. వడ్డీ సాలీనా 9.99 శాతం నుండి 45 శాతం వరకు ఉంటున్నది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 'స్టాష్ ఫిన్' అనే కంపెనీ వడ్డీ సంవత్సరానికి 45 శాతం. అంటే దాదాపు నెలకు నాలుగు రూపాయలు. అదేవిధంగా 'పెసెన్స్' అనే కంపెనీ 40 శాతం వసూలు చేస్తున్నది. వీటిలో నెలవారీ వడ్డీ వసూలు చేసేవి, మూడు నెలలకొకసారి చేసేవి ఉన్నాయి. అయితే నెలవారీ వసూలు చేసేవే ఎక్కువ. వడ్డీ ఎంత శాతం వసూలు చేయాలనే దానిపై రిజర్వుబాంకు నిబంధన గాని, గరిష్ఠ పరిమితి గాని ఏమీ లేదు. ఇంకొక మతలబు ఏమంటే రుణం తీసుకొనే వ్యక్తికి వడ్డీ విషయాన్ని చాలా కంపెనీలు ముందుగా తెలియజేయటం లేదు. అదే విధంగా రుణ షరతుల గురించి కూడా చాలా గోప్యత ఉంటున్నది. ఈ విషయంలో రుణం తీసుకొనే వ్యక్తి అప్రమత్తంగా ఉండాలి. మూడవది, మంజూరు చేయబడిన మొత్తాన్ని రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం రుణం తీసుకొన్న వ్యక్తి బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. కాని చాలా కంపెనీలు డిజిటల్ పేమెంట్ ఖాతాలు నిర్వహించే కంపెనీల 'వాలెట్'లు, మూడవ వ్యక్తి (థర్డ్ పార్టీ) ఖాతాలలో జమ చేస్తున్నాయి. చాలా సందర్భాలలో ఆ థర్డ్ పార్టీ రుణం ఇచ్చే కంపెనీకి అనుబంధ సంస్థ అయి ఉంటుంది. కాబట్టి దీనిని గమనించాలి.

నాల్గవది, ప్రాసెసింగ్ చార్జీలు. ఇవి ఎంత, ఏమిటి అనే విషయంగా స్పష్టత ఏమీ ఉండదు. చాలా సందర్భాలలో ఇవి రుణం మొత్తంలో 5 శాతం నుండి 10 శాతం వరకు ఉంటున్నాయి. వీటిని అప్పు తీసుకున్న వారికి ముందుగా తెలియజేయడం లేదు. వీటిపైన కూడా రిజర్వుబాంకు నియంత్రణ ఏమీ లేదు. ఎక్కువ కంపెనీలు రుణం మంజూరు చేసేటప్పుడే, ఈ చార్జీలను మినహాయించుకొని, మిగిలిన మొత్తాన్ని అతనికి బదిలీ చేస్తున్నాయి.

ఐదవది అతి ముఖ్యమైనది రుణగ్రహీతకు జీవిత బీమా చేయడం. ప్రతి కంపెనీ దీనిని తప్పనిసరి చేస్తున్నాయి. పైకి ఇది రుణగ్రహీత అనుకోని సందర్భంలో మరణిస్తే కంపెనీకి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు అనిపిస్తుంది. దీని ప్రీమియమ్‌లన్నీ కూడా రుణ గ్రహీతే చెల్లించాలి. ఇవి వడ్డీతో కలిపి వసూలు చేయబడతాయి. ఇటీవల జరిపిన కొన్ని అధ్యయనాలు, పోలీసు కేసుల ద్వారా వెలుగులోకి వచ్చిన అంశం ఏమంటే రుణ గ్రహీతలు అప్పు చెల్లించలేని సందర్భాలలో వారిని చనిపోయేందుకు ప్రేరేపిస్తున్నారు. ఇది ఇంకా నిగ్గు తేలవలసి ఉంది. ఏదైనా ప్రత్యేక దర్యాప్తును ఆదేశిస్తే తప్ప, ఇటువంటి విషయాలు వెలుగులోకి రావు.

ఆరవది రుణ గ్రహీతను, వారి కుటుంబ సభ్యులను మానసికంగా, సామాజికంగా వేధించడం. దీనికి సంబంధించి అనేక సందర్భాలలో కేసులు నమోదవుతున్నాయి. వసూలుకుగాను కంపెనీలు కొంతమంది ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవడం, వారి ద్వారా అమానవీయ కార్యకలాపాలు చేపట్టడం సాధారణంగా మారుతున్నది. దీనిని అరికట్టకపోతే ఇదొక సామాజిక సమస్యగా పరిణమిస్తుంది. ఈ విషయమై రుణం ఇచ్చే కంపెనీకి (ఆర్.బి.ఐ రెగ్యులేటెడ్ ఎంటిటీ), ఏజెంటుకు (లోన్ సర్వీస్ ప్రొవైడర్-ఎల్.ఎస్.పి) మధ్య తప్పనిసరిగా కాంట్రాక్టు అగ్రిమెంట్ ఉండాలని రిజర్వు బ్యాంకు స్పష్టం చేసింది. అప్పుడే ఏజెంట్ అనైతిక చర్యలకు లోన్ కంపెనీని బాధ్యుని చేయగలుగుతాం. అలాగే రిజర్వుబాంకు రుణానికి సంబంధించిన నియమ నిబంధనలన్నింటిని ముందుగానే రుణగ్రహీతకు తెలియ చేయాలని, రుణం మంజూరు చేసిన వెంటనే, అతని వెంటపడకుండా ఒక 'కూలింగ్ ఆఫ్' కాలం ఉండాలని నిర్దేశించింది.

## ప్రాణం కాపాడిన పచ్చబొట్టు

**మహబూబ్ నగర్,తెలంగాణ దిశ :** భూమి మీద నూకలు ఉంటే.. చావు చివరి అంచుదాక వెళ్ళినా సరే బతుకుదారు అంటారు పెద్దలు. ఇతడి విషయంలోకూడా అదే జరిగింది. అతడు తన చాతి మీద పొడిపించుకున్న నాయకుడి పచ్చబొట్టు ప్రాణాలు కాపాడింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజకీయాభిమానం ఒక్కోసారి ప్రాణాలు కూడా కాపాడుతుందని ఈ సంఘటన నిరూపించింది. ఉమ్మడి పాలమూరు జిల్లా వనపర్తి పట్టణంలో పీర్ల గుట్ట అనే ఓ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతానికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమకారుడు. పైగా ఇతడికి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంటే ప్రాణం. అతని మీద ఉన్న ఇష్టంతో చాతి మీద పచ్చబొట్టు పొడిపించుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని కూడా రాయించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రమేష్.. భారత రాష్ట్ర సమితిలో కీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా రమేష్ హైదరాబాద్ లో ఉంటున్నారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తు న్నారు. సరిగ్గా మూడు రోజులక్రితం వనపర్తి వచ్చారు. పీర్లగుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తమ బంధువులు నివాసం ఉంటుంటే అక్కడికి వెళ్లారు. ఆదివారం వారు టిఫిన్ పెట్టడంతో తిన్నారు. ఆ తర్వాత ఒకసారి అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు కదిలించినప్పటికీ చలనం లేకపోవడంతో చనిపోయారని భావించారు.రమేష్ చనిపోయాడని కుటుంబ సభ్యులందరూ బంధువులకు సమాచారం అందించారు. అందరూ వచ్చిన తర్వాత అంత్య క్రియ లకు ఏర్పాట్లు చేశారు. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డికి కూడా చెప్పారు. రమేష్ గురించి నిరంజన్ రెడ్డికి తెలుసు కాబట్టి.. ఆయన అంత్యక్రియలకు హాజరు కావడానికి వచ్చారు. అయితే రమేష్ మృతదేహం పై తన పచ్చబొట్టు ఉండడాన్ని చూసి నిరంజన్ రెడ్డి చలించి పోయారు. అంతేకాదు రమేష్ శ్వాస తీసుకుంటున్నట్టు పచ్చబొట్టు ద్వారా నిరంజన్ రెడ్డికి అనిపించింది.

# అడవి దారిలో నడిచి.. అంగన్‌వాడీ నడిపి



మొన్నీమధ్య 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆఫీసుకు ప్రతిరోజూ విమానంలో ప్రయాణిస్తున్న మహిళ గురించి వార్తల్లో వచ్చింది. ఆమె వృత్తినిబద్ధతను అందరూ కొనియాడారు. లక్షల్లో జీతం సంపాదిస్తున్న ఆమె జీతంలో చాలా భాగం ప్రయాణానికే ఖర్చు పెడుతోందని ఆశ్చర్యపోయారు. అయితే ఇప్పుడు మనం చెప్పుకుంటున్న అన్నాలక్ష్మి అనే మహిళ అంత జీతం అందుకోవడం లేదు. అంతెత్తున విమానంలోనూ ప్రయాణించడం లేదు. చిన్నార్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి సమీపంలో ఉన్న మారుమూల థయన్నకుడి గ్రామ అంగన్వాడీ కార్యకర్తగా రూ.12,500 జీతానికి ఆమె పనిచేస్తోంది. 17 ఏళ్లుగా ఆ కేంద్రంలో పిల్లలకు విద్య చెప్పేందుకు ఆమె ప్రతిరోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తోంది. ఆ దారిలో 6 కిలోమీటర్ల మేర రహదారే లేదు. వన్యమృగాలు ఏ వైపు నుండి వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మొన్నీమధ్యే ఫిబ్రవరి 6న ఓ గిరిజనుడిని అడవి ఏనుగు దాడి చేసి చంపేసింది. ఈ ఘటన జరిగిన తరువాత కూడా అన్నాలక్ష్మి ఆ దారి గుండానే ప్రయాణించింది. పదిరోజుల క్రితం, ఆ వ్యక్తిని చంపిన ఏనుగు అన్నాలక్ష్మిని కూడా వెంబడించింది. ఎలాగోలా దాన్ని నుండి తప్పించుకుని మరుసటి రోజు మళ్లీ యథావిధిగా తన ప్రయాణాన్ని కొనసాగించింది ఆమె.

'2007లో 21 ఏళ్ల వయసులో అంగన్వాడీ కార్యకర్తగా ఇక్కడికి వచ్చాను. ఈ ప్రాంతంలోని గిరిజనులు నా జీవితంలో భాగమైపోయారు. మా ఇంటి నుండి అంటే పల్లానాడు నుండి ఉదయం 6:45కి బయల్దేరతాను. మరయూర్ టౌన్ నుండి చిన్నర్ కేంద్రానికి చేరుకుంటాను. అక్కడికి నుండి అంగన్వాడీకి వెళ్లేందుకు మొత్తం 16 కిలోమీటర్లలో 6 కిలోమీటర్లు అడవిగుండా ప్రయాణించాలి. ఇదొక్కటే దారి. తిరిగి మళ్లీ 5 గంటలకు నేను ఇంటికి చేరేవరకు నా ఫోను సిగల్స్ కూడా పనిచేయవు. అంటే మార్గమధ్యంలో నాకు ఏదైనా ప్రమాదం జరిగినా బయట వ్యక్తులకు వెంటనే తెలియదు' అని అన్నాలక్ష్మి తన రోజువారీ దినచర్య గురించి చెబుతున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ దారిలో ప్రయాణి స్తున్న అన్నాలక్ష్మి అక్కడి గిరిజన కుటుంబాల్లో ఒకరిగా మారిపో యారు. వారితో మాట్లాడుతూ వన్యప్రాణుల కదలికలు,తప్పించుకో వడం వంటి ప్రాణరక్షణ చర్యలను తెలుసుకున్నారు. 'గిరిజనుల నుండి పొందిన ఆ అవగాహనతో జంతువుల పాదముద్రలు గమనిస్తూ వెళతాను. అయినా దాడి జరుగుతూనే ఉంటుంది. నా సహాయకురాలు అల్ఫోన్సాతో వెళ్తున్నప్పుడు మొన్నీమధ్యే ఓ అడవి ఏనుగు మమ్మల్ని వెంబడించింది. చెట్ల చాటున, రాళ్ల మాటున దాక్కుని ఎలాగోలా దాన్నినుండి తప్పించుకున్నాం' అని ఇటీవల జరిగిన ప్రమాదం గురించి ఆమె గుర్తుచేసుకున్నారు.

సాధారణంగా గిరిజన ప్రాంతాల్లో చదువు నేర్చుకునేందుకు పిల్లలను బడికి పంపరు. ఈ విషయం గురించి అన్నాలక్ష్మి తన అనుభవాన్ని ఇలా పంచుకున్నారు. 'ఇక్కడి ప్రజలు తమ పిల్లలను ఓ గుడ్డలో చుట్టుకుని వీపుకి తగిలించుకుని తాము పనిచేసే చోట్లకి తీసుకెళ్లిపోయేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. తల్లులతో అడవిలోకి వెళ్లేకంటే నాతో స్కూలుకి రావడానికే పిల్లలు ఇష్టపడుతున్నారు' అని అన్నాలక్ష్మి గర్వంగా చెప్పారు.

ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న అన్నాలక్ష్మి ఇప్పుడు ఇద్దరు బిడ్డల తల్లి. ఒకపక్క ఇంటిని చూసుకుంటూ, పిల్లల సంరక్షణ చేస్తూ ప్రమాదకర పరిస్థితిల్లో ఉద్యోగం చేయడం అంత ఆషామాషీ కాదు. '2016లో ఇంటికి తిరిగివస్తుండగా రోడ్డు యాక్సిడెంట్ జరిగింది. నేను మరయూర్ టౌన్ ఆస్పత్రిలో చేరిన సాయంత్రానికి గాని మా కుటుంబసభ్యులకు తెలియలేదు.

## లెబనాన్‌పై దాడులు మానవ హక్కుల ఉల్లంఘనే..!

ఐరాస: లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస శరణార్థుల హైకమిషనర్ ఫిలిప్పో గ్రాండి వ్యాఖ్యానించారు. సాధారణ పౌరులను చంపడంతో పాటు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబు దాడులతో లెబనాన్‌పై విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన లెబనాన్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మానవతా కార్యకలాపాలను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా లక్ష్యంగా పేర్కొంటూ ఇజ్రాయిల్ చేపడుతున్న వైమానిక, భూతల దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అన్ని దేశాలతో పాటు, సాయం అందిస్తున్నవారు ఈ రోజు గాజాలో, లెబనాన్‌లో జరుగుతున్న మారణహోమాన్ని ఆపాలని అన్నారు. లెబనాన్‌లో వివిధ ప్రదేశాలలో ప్రభావితమైన ఆరోగ్య సదుపాయాలతో పాటు మానవ హక్కుల తీవ్రమైన ఉల్లంఘనల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తనకు వివరించిందని గ్రాండి తెలిపారు. పౌరుల నివాసాలపై దాడులు కూడా ఉల్లంఘనలేనని అన్నారు. దాడులతో 2,20,000 మంది సిరియా మీదుగా లెబనాన్ సరిహద్దు దాటారని, వీరిలో 70 శాతం మంది సిరియన్లు, 30 శాతం మంది లెబనాన్ వాసులు ఉన్నారని అన్నారు. అయితే ఇవి ప్రాథమిక అంచనా మాత్రమేనని చెప్పారు. గత సిరియా ప్రధాన సరిహద్దు మస్నాపై ఇజ్రాయిల్ దాడులతో విరుచుకుపడిందని, అయితే ప్రజల వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. తిరిగి తమ నివాసాలకు చేరుకుంటున్న సిరియన్లకు తగిన భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు సిరియా ప్రభుత్వంపై ఉందని అన్నారు.

# టార్గెట్ కమ్మ సామాజిక వర్గం!

**గుంటూరు,తెలంగాణ దిశ :** ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయా ంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది.వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆసామాజిక వర్గానికి చెందిన కొడాలి నానికి మంత్రి పదవి ఇచ్చారు. కానీ విస్తరణలో భాగంగా తీసేసారు. వల్లభనేని వంశీ మోహన్ లాంటి నేతలు వైసీపీలోకి ఫిరాయించారు. కరణం బలరాం వంటి సీనియర్ను ప్రలోభ పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దేవినేని అవినాష్ వంటి నేతకు ప్రోత్సహించారు. అయితే అదే సమయంలో కమ్మ సామాజిక వర్గం మూలాలపై దెబ్బ తగలడంతో వారు వీటిని పరిగణలోకి తీసుకోలేదు. ఒకరిద్దరు నాయకుల తప్ప కమ్మ సామాజిక వర్గాన్ని తొక్కేసారన్న ఆరోపణలను మూటగట్టుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి దీని పర్యవసానాలు తెలిసాయి. అందుకే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.వల్లభనేని వంశీని పరామర్శించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చాలామం దికి నచ్చలేదు. కొంతమంది సీనియర్లకు కూడా ఇది మింగుడు పడలేదు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెంచడానికి వల్లభనేని వంశీ లాంటి నేతలు కారణం.

Volume : 3 Issue No. 185 తెలంగాణ దిశ WEDNESDAY, JANUARY, 14 , 2026 బుధవారం, జనవరి 14 , 2026

# అందుకే ఆ సినిమా ఒప్పుకున్నా..



జయాపజయాల సంగతి అటుంచితే.. మంచి నటిగా మాత్రం గుర్తింపు తెచ్చుకుంది శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అతికొద్ది సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నది ఈ భామ. ఈ మధ్యకాలంలో విడుదలైన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకీ తులసీ కుమారి సినిమాలు అనుకున్నంతగా ఆడకపోయినా.. జాన్వీకి మాత్రం మంచి పేరే తెచ్చిపెట్టాయి. రీసెంట్‌గా కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఓ యాక్షన్ డ్రామాలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది జాన్వీ. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో నటించేందుకు తానెందుకుఒప్పుకున్నానో తెలుపుతూ 'కేవలం రొమాంటిక్ పాత్రలే కాదు, ఏజానర్ సినిమాలైనాచేయగలనని నిరూపించుకోడానికే ఈ సినిమాకుసైన్ చేశాను. ఇది యాక్షన్,రివైంజ్, ఇంటెన్స్ డ్రామా. ఇందులో నాది స్ట్రాంగ్ క్యారెక్టర్. ఎనర్జీ, ఎమోషన్, మరింత బలంగా చూపించే అవకాశం ఈ పాత్రలో ఉన్నది' అని జాన్వీ తెలిపింది.

# టాలీవుడ్ ట్రీట్స్

నవంబర్ నెల టాలీవుడ్ కి ఎంతో స్పెషల్ కాబోతుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు,రాజమౌళి సినిమాకు సంబంధించిన ఒక కీలక అప్డేట్ గ్రాండ్ గా రివీల్ కాబోతుంది. దీని కోసం టాలీవుడ్ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు మొత్తం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ ఈవెంట్ కి అవతార్ మూవీ డైరెక్టర్ జేమ్స్ కెమరూన్ కూడా రాబోతున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. ఆ రోజు ఆయన చేత టైటిల్ ని రివీల్ చేయించడమే కాకుండా, ఒక గ్లింప్స్ వీడియో ని కూడా విడుదల చేయించబోతున్నారట. దీని తర్వాత ప్రభాస్, రామ్ చరణ్ వరుసగా తమ అభిమానులకు ట్రీట్ ఇవ్వబోతున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'రాజా సాబ్' మూవీ షూటింగ్ లో బిజీ గా ఉన్న సంగతి తెలిసిందే. టాకీ పార్ట్ మొత్తం పూర్తి అయ్యింది కానీ, సాంగ్స్ చిత్రీకరణ మాత్రం బ్యాలన్స్ ఉండిపోయింది.ప్రస్తుతం ఆ సాంగ్స్ చిత్రీకరణ పనిలో ఉంది మూవీ టీం. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియా లో లీకై బాగా వైరల్ అయ్యాయి. ఇదంతా పక్కన పెడితే ఈ సినిమాలోని మొదటి లిరికల్ వీడియో సాంగ్ ని నవంబర్ మొదటి వారం లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు అట. ఓజీ మూవీ మ్యూజిక్ తో యూత్ ఆడియన్స్ ని ఒక ఊపు ఊపిన థమన్, ఈ చిత్రానికి కూడా సంగీతం అందించాడు. ప్రభాస్ కి మొట్టమొదటిసారి పనిచేయడంతో ది బెస్ట్ ఇచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నం చేసాడట థమన్. మొదటి పాటతోనే సిక్సర్ ని కొట్టాలి, ఆడియన్స్ దృష్టిని ఆకర్షించాలి అనే లక్ష్యం తో ఉంది మూవీ టీం. అందుకు తగ్గట్టు గానే మొదటి పాటని డిజైన్ చేశారట. ఇందులో ప్రభాస్ డ్యాన్స్ కూడా మేజర్ హైలైట్ గా ఉండబోతుందని టాక్.మరోపక్క గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా తన అభిమానులకు స్వీట్ సర్ప్రైజ్ ఇవ్వబోతున్నాడు. ప్రస్తుతం బుచ్చి బాబు తో ఆయన 'పెద్ది' అనే చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ ని అందిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మొదటి లిరికల్ వీడియో సాంగ్ ని కూడా నవంబర్ నెలలోనే విడుదల చేయబోతున్నారట. అలా నవంబర్ లో స్టార్ హీరోల సినిమాలు విడుదల కాకపోయినా, వాళ్ళ కొత్త సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ తో అభిమానులను వరుసగా ఉక్కిరిబిక్కిరి చేయబోతున్నారు. 'రాజా సాబ్' చిత్రం జనవరి 9 న విడుదల కాబోతుండగా, 'పెద్ది' చిత్రం మార్చి 26 న విడుదల కాబోతుంది.

# శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ





శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా – శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.

# నటి దీప్తి మన్నె పెళ్లి పీటలెక్కబోతుంది..

టెలివిజన్ ప్రపంచంలో తన అందం, అభినయం, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నటి దీప్తి మన్నె త్వరలో పెళ్లి పీటలెక్కబోతోంది. రాధమ్మ కూతురు', 'జగద్ధాత్రి'లి సీరియల్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న దీప్తి,
తన జీవితంలోని కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నట్లు స్వయంగా వెల్లడించింది. మొన్నటి వరకు కాబోయే భర్త ముఖాన్ని గోప్యంగా ఉంచిన దీప్తి, ఇప్పుడు సోషల్ మీడియాలో అతని ఫేస్ రివీల్ చేసింది. తన కాబోయే జీవిత భాగస్వామి పేరు రోహన్ అని ప్రకటించింది.ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరూ కలిసి దిగిన ఫోటోలను షేర్ చేస్తూ .. "ప్రియమైన రోహన్, నేను ఎదురు చూసిన వ్యక్తివి నువ్వే. దేవుడు ఇచ్చిన అత్యంత అందమై న బహుమతి నువ్వు. నన్ను నీ జీవిత భాగస్వామిగా ఎంచుకున్నం దుకు ధన్యవాదాలు. నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అంటూ భావోద్వేగ పూరిత క్యాప్షన్ రాసింది. జీ టీవీ కుటుంబం సాక్షిగా ఈ హ్యాపీ న్యూస్‌ను ప్రకటించిన దీప్తికి సహ నటీనటులు, సీరియల్ టీమ్ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# హీరోయిన్ కాకుంటే రాశీ ఖన్నా ఏమయ్యేదో తెలుసా..!



ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నరాశీ ఖన్నాకి సంబంధించిన ఆసక్తికర విషయం నెట్టింట వైరల్ అవుతుంది.నటన అనేది తన గోల్ కాదని, ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలు కన్నానని చెప్పుకొచ్చింది. చదువులో ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిన ఈ ఢిల్లీ అమ్మాయి, జీవితంలో టర్నింగ్ పాయింట్స్ గురించి ఊహించలేదు. 1990 నవంబర్ 30న ఢిల్లీలో జన్మించిన రాశి ఖన్నా, చిన్నప్పటి నుంచే పాఠశాలలో టాపర్‌గా నిలిచేది. ఢిల్లీ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసింది.డిగ్రీ చదువుతున్న సమయంలోనే కొంతకాలం అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ కోసంకాపీ రైటింగ్ కూడా చేసింది. అదే సమయంలో ఐఏఎస్ కావా లన్న స్వప్నాన్ని గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగింది. కానీ జీవితం లో ఊహించని మలుపులతో నటన వైపు వచ్చేసింది. డిగ్రీ చదువుతున్న సమయంలోనే మోడలింగ్ అవకాశాలు వచ్చిన రాశి, తక్కువ సమయంలోనే వెండితెరపై అడుగుపెట్టింది. 2013లో సుజిత్ సర్కార్ దర్శకత్వంలో వచ్చిన 'మద్రాస్ కేఫ్' ద్వారా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో జాన్ అబ్రహం భార్యగా నటించిన ఈమెను ప్రేక్షకులు గుర్తుపెట్టుకున్నారు. 2014లో నాగశౌర్యతో కలిసి నటించిన 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది రాశి ఖన్నా. ఆతర్వాత 'మనమ్','తొలిప్రేమ','వెంకీమామ', 'ప్రతిరోజూ పండగే', 'సర్దార్','థాంక్యూ' వంటి చిత్రాల్లోనటించి క్లాస్ అండ్ మాస్ ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలన్న కలను పక్కన పెట్టి, ఇప్పుడు ఒక్కో చిత్రానికి కోటికి పైగా పారితోషికం తీసుకుంటున్న రాశి ఖన్నా,తమిళ్, హిందీ ఇండస్ట్రీలలో కూడా తన స్థానాన్ని కల్పిం చుకుంది. ఇటీవల పవన్ బర్త్‌డే సందర్భంగా షూటింగ్ సెట్స్‌లో నుంచి ఒక ఫోటో లీక్ చేసి ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చింది. మొత్తానికి రాశీ ఖన్నా డ్రీమ్ గోల్ చాలా పెద్దదే అని తెలు సుకొని ఫ్యాన్స్ అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ సినిమాలు చేస్తా: ఇలియానా..



గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది.
ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి ఇవన్నీ నాకు చాలా ఇష్టం.నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు.
అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

# నాకు ఏ కష్టం వచ్చినా ఫస్ట్ కాల్ అతనికే చేస్తా



మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీవల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఆమె మాటల్లో.. "మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215